
ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 4
సంచిక : 93
గురువారం 16 అక్టోబర్ 2025
చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్
HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## త్వరలో అక్రిడిటేషన్ పాలసీ



2




జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నేటి (బుధవారం) నుంచి నామినేషన్లు ఊపందుకోనున్నాయి. ఈరోజు ఉదయం 11 గంటలకు బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత నామినేషన్ దాఖలు చేయనున్నారు. షేక్‌పేట్ తహశీల్దార్ కార్యాలయంలో మాగంటి సునీత నామినేషన్ వేయనున్నారు. సునీతతో పాటు మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ తహశీల్దార్ కార్యాలయానికి వెళ్లనున్నారు. అయితే సాదాసీదాగా నామినేషన్ కార్యక్రమం నిర్వహించాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. అలాగే కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఎల్లుండి (ఈనెల 17) నామినేషన్ వేనున్నారు.




# ఊపందుకున్న జూబ్లీహిల్స్ నామినేషన్లు

**హైదరాబాద్ - రోమింగ్ న్యూస్**

అటు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు తమ అభ్యర్థులను ప్రకటించడమే కాకుండా... ప్రచారాన్ని కూడా విస్తృతం చేశాయి. ఆయా పార్టీల అభ్యర్థులు నామినేషన్లను కూడా దాఖలు చేయనున్నారు. కానీ బీజేపీ పార్టీ మాత్రం ఇంకా అభ్యర్థిని ప్రకటించని పరిస్థితి. నేడు బీజేపీ అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇక జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైన వెంటనే నామినేషన్ల షురూ అయ్యాయి. మొదటి రోజు 10 మంది నామినేషన్లు వేశారు. అలాగే రెండో రోజు 10 మంది నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తం రెండు రోజుల్లో 20 మంది అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేశారు. ఇందులో 6 రిజిస్టర్ పార్టీలు కాగా 14 మంది స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు.

# పాతగుట్టకు 50 ఫీట్ల రోడ్డు

## అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు

స్థానికులను ఒప్పించి పరిష్కారం చూపిన యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు.

పాతగుట్ట చౌరస్తా వద్ద ఆర్చి నిర్మాణం -పాత గుట్ట చౌరస్తా వద్ద ఆర్చితో భక్తులకు మేలు



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**

పాతగుట్ట రోడ్డును సరికొత్త హంగులతో అభివృద్ధి చేసేందుకు 50 ఫీట్లతో రోడ్డు నిర్మాణం చేసేందుకు యాదగిరిగుట్టలోని పాత గుట్ట స్థానికులతో సంప్రదింపులు జరిపిన యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏపూరి భాస్కర్ రావు బుధవారం పరిష్కారం చూపించారు. అతుకులు... గతుకులతో అనేక పాట్లు పడే యాదగిరిగుట్ట శ్రీ పాత లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వెళ్లే రోడ్డు మార్గం భాస్కర్ రావు చూపించిన చొరవ వల్ల సరికొత్త హంగులతో నిర్మాణం చేసుకునే అవకాశం ఏర్పడింది. భక్తులు హాయిగా దర్శనం చేసుకోవడానికి అవసరమైన రోడ్డు మార్గానికి అవసరమైన 50 ఫీట్ల రోడ్డును వేయించేందుకు స్థానికుల నుంచి ఆమోదం వచ్చేలా యాదాద్రి భువనగిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఏపూరి భాస్కరరావు చేయగలిగారు. ఒకవైపు స్థానికులు సంతోషంగా ఉండే విధంగా... మరో విధంగా దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అవసరమైన రోడ్డు మార్గం చూపించే విషయంలో ఆయన స్థానికుల మనసును ఇబ్బంది పెట్టకుండా ఒప్పించగలిగారు. దీంతో ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పాతగుట్ట లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధికి మంచి రోడ్డు మార్గాన్ని వేయాలన్న తలంపుకు భాస్కర్ రావు చేసిన కృషితో మార్గం సుగమం అయింది. దీంతో భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.కొంతమంది స్థానికులకు మాత్రం తమ అతిపెద్ద ఆస్తిని పోగొట్టుకుంటున్నామన్న బాధను వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు ఎంతో సమన్వయంతో స్థానికులను ఒప్పించిన విషయం యాదగిరిగుట్టలో చర్చనీయాంశమైంది.

**సున్నితమైన సమస్యకు అతి చక్కటి పరిష్కారం**

ఎంతో సున్నితమైన ఈ సమస్యను పరిష్కరించేందుకు ఆయన స్థానికులతో భాస్కర్ రావు అనేక దఫాలుగా చర్చలు జరిపారు. మున్సిపల్ అధికారులు ఒకవైపు, రెవెన్యూ అధికారులు ఒకవైపు స్థానికులను ఒప్పించే ప్రయత్నం చేసినా స్థానికులను ఒప్పించలేకపోయారు. చివరికి అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు రంగంలోకి దిగి సమస్యకు పరిష్కారం ఇవ్వగలిగారు.

**50 ఫీట్ల రోడ్డుతో పాత గుట్టకు మహర్దశ**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి అనుబంధ ఆలయంగా కొనసాగుతున్న పాతగుట్టకు 50 ఫీట్ల ఈ రోడ్డు మార్గం ఏర్పడితే ఎంతో మేలు కలుగుతుంది. యాదగిరిగుట్ట ప్రధాన రహదారిపై సర్కిల్ ఏర్పాటు చేసి అక్కడే ఒక ఆర్చిని నిర్మాణం చేస్తే భక్తులు అధిక సంఖ్యలో పాతగుట్టను సందర్శించే విధంగా డిజైన్లు రూపొందించాలన్న చర్చలు కూడా ఈ సందర్భంగా భాస్కరరావు చేశారు.ఇటీవల పాతగుట్ట రోడ్డు వద్ద ట్రాఫిక్ నిబంధనలు ఏర్పాటు చేయడంలో పాతగుట్టను దర్శించుకునే భక్తుల సంఖ్య తగ్గిపోయిందనే ఆరోపణలు కూడా వెల్లువెత్తాయి. పాత గుట్ట రోడ్డుకు ట్రాఫిక్ నిబంధనలల్లో భాగంగా బారికేడ్లు ఏర్పాటు చేయడంతో భక్తులు పాత గుట్టకు ఎటువైపు నుంచి వెళ్లాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు.



**పాత గుట్ట చౌరస్తా వద్ద ఆర్చి తో భక్తులకు మేలు**

ఈ నేపథ్యంలో పాతగుట్టకు వెళ్లే రోడ్డు వద్ద సర్కిల్ ఏర్పాటు చేసి అక్కడ ఒక ఆర్చి ఏర్పాటు చేసినట్లయితే ప్రతి ఒక భక్తునికి పాత గుట్ట ఆలయానికి వెళ్లే రోడ్డు మార్గం తెలిసే అవకాశం ఉందని అధికారులు ఒక అవగాహనకు వచ్చారు. దీనికి సంబంధించిన ప్రాథమిక చర్చలు కూడా పూర్తయ్యాయి. ఆలేరు ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఈ మేరకు తనకున్న పలుకుబడితో సీఎం రేవంత్ రెడ్డితో నిధులు విడుదల చేయిస్తాడన్న నమ్మకం ఉండడంతో ఇక పాతగుట్ట రోడ్డు వైపు ఉన్న ప్రాంతానికి... పాత గుట్టకు వెళ్లే భక్తులకు... పాత గుట్టకు మహర్దశరానున్నది.

# మంత్రుల మధ్య వివాదాలు లేవు



**హైదరాబాద్ - రోమింగ్ న్యూస్**

మంత్రుల మధ్య వివాదాలపై మంత్రి శ్రీధర్ బాబు కీలక వ్యాఖ్యలు చేశారు. మంత్రుల మధ్య వివాదాలు లేవని స్పష్టం చేశారు. తాను సీనియర్ కాంగ్రెస్ వాదినని చెప్పుకొచ్చారు. తనకి నీచ రాజకీయం చేసే శక్తి లేదు.. యుక్తి అంతకన్నా లేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తాను పార్టీని నమ్ముకొని ఉన్నానని క్లారిటీ ఇచ్చారు. హైదరాబాద్‌లో ఇవాళ(బుధవారం) ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. పార్టీని నమ్ముకోకుండా అటు, ఇటు పోయే వ్యక్తిని తాను కాదని స్పష్టం చేశారు. తాను పార్టీని బలోపేతం చేసే వ్యక్తినని చెప్పుకొచ్చారు. దేశంలో ఓట్ల చోరీ జరిగిందని చెప్పిందే కాంగ్రెస్ అని గుర్తుచేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో ఓడిపోతామనే బీఆర్ఎస్ నేతలు సాకులు వెతుకుతున్నారని విమర్శించారు. ఓటర్ల జాబితా తయారు చేసిందే గత బీఆర్ఎస్ ప్రభుత్వమని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వానిది రామరాజ్యమని అభివర్ణించారు. తెలంగాణలోని ప్రజలందరూ రామరాజ్యాన్ని కోరుకుంటున్నారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.

## నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా..



**హైదరాబాద్ - రోమింగ్ న్యూస్**

జాగృతి జనం బాట పేరుతో కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాల్లో యాత్ర చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ సందర్భంగా బుధవారం నాడు యాత్రపై మీడియాతో కవిత మీట్లాడుతూ.. నాలుగు నెలల పాటు యాత్ర ఉంటుందని.. ప్రతి జిల్లాల్లో రెండు రోజులు ఉంటామన్నారు. జిల్లాల్లో ఉన్న అన్ని వర్గాల ప్రజలతో కలిసి మాట్లాడతామని

2లో



## గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కాబోతుంది

**హైదరాబాద్ - రోమింగ్ న్యూస్**

తెలంగాణలో మరోసారి గులాబీ పార్టీ జైత్రయాత్ర జూబ్లీహిల్స్ నుంచే ప్రారంభం కాబోతున్నదని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. తమ అభ్యర్థి మాగంటి సునీతకు అన్ని వర్గాల నుంచి మద్దతు వెల్లువెత్తుతున్నదని ధీమా వ్యక్తం చేశారు. అన్ని వర్గాల మద్దతు, అండతో తమ పార్టీ అభ్యర్థి సునీత ఘన విజయం సాధించబోతున్నదని వ్యాఖ్యానించారు. రెండు సంవత్సరాల ఈ విఫల కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీకి బుద్ధి చెప్పడానికి ప్రతి ఒక్కరూ మాగంటి సునీతకు మద్దతు ఇవ్వాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్‌లో జరుగుతున్న ఎన్నిక పార్టీల మధ్యలో జరుగుతున్న ఎన్నిక కాదని.. ఈ ఉప ఎన్నిక ఇద్దరు వ్యక్తుల ఎన్నిక కాదని చెప్పారు. ఈ ఎన్నిక పదేండ్ల అభివృద్ధి పాలనకి.. రెండు సంవత్సరాల అరాచక పాలనకి మధ్య జరుగుతున్న ఉపఎన్నిక అని పేర్కొన్నారు. పదేండ్ల రైతుబంధు పాలనకు, రెండు సంవత్సరాల రాక్షస పాలనకి మధ్య జరుగుతున్న ఎన్నిక అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత నామినేషన్‌కు వెళ్ళేముందు ఈ మేరకు బుధవారం

2లో

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
శుక్రవారం
07 మార్చి 2025



# త్వరలో అక్రిడిటేషన్ పాలసీ

హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు.

బుధవారం నాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్నికాపాడేవిధంగా శాస్త్రీయ పద్దతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు.వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

# అభివృద్ధి పాలనకు, అరాచక పాలనకు జరుగుతున్న ఉపఎన్నిక: కేటీఆర్

మొదటిపేజి తరువాయి

కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. జూబ్లీహిల్స్‌లో ఆడబిడ్డ గెలుపు కోసం రాష్ట్రంలోని కోటి 67 లక్షల మంది ఆడబిడ్డలు ఎదురుచూస్తున్నారని చెప్పుకొచ్చారు. ఈమె గెలుపుతోనైనా ప్రభుత్వం ఆడబిడ్డలకు ఇచ్చిన హామీ మేరకు నెలకు రూ.2500 ఇస్తుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. లక్షల మంది రైతన్నలు సునీత గెలుస్తుందని ఆశిస్తున్నారని అభిప్రాయపడ్డారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, తర్వాత మోసపోయిన యువతి యువకులు ఎన్నికలో కాంగ్రెస్ ను ఓడించేందుకు చూస్తున్నారని విమర్శించారు. తమ ఇళ్లు కూలగొట్టిన అరాచకాలను చూసిన తర్వాత, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని, ఆ అరాచకాలు ఆగాలని హైదరాబాద్ నగర పేదలు చూస్తున్నారని అన్నారు.మూతపడుతున్న బస్తీ దవాఖానాలు, ఉచిత తాగునీరు ఆగిపోతున్న విషయాలు ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక ఇల్లు కూడా హైదరాబాదులో కట్టలేదని దుయ్యబట్టారు. కేసీఆర్ హైదరాబాద్‌లో నిర్మించిన లక్ష ఇళ్లు, ఇచ్చిన ఇళ్ల పట్టాలు, ఇతర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అన్నీ కూడా హైదరాబాద్ నగర ప్రజలకు గుర్తున్నాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ చేతిలో మోసపోయిన మైనార్టీలకు ఈ ఎన్నిక ఒక అవకాశంగా భావిస్తున్నారని అభిప్రాయపడ్డారు. తమకు ఇచ్చిన బీసీ డిక్లరేషన్, రిజర్వేషన్లు అన్నీ మోసమని, ఈ అంశంలో గుణపాఠం చెప్పడానికి రాష్ట్రవ్యాప్తంగా బీసీలు సిద్ధంగా ఉన్నారని మండిపడ్డారు.దళిత బంధు, అభయహస్తం అని చెప్పి మోసం చేసిన దళితులు కూడా ఆగ్రహంతో ఉన్నారని చెప్పారు. కేసీఆర్ ఆధ్వర్యంలో మరోసారి పాలన రావడానికి, హైదరాబాద్ నగరంలో జరుగుతున్న ఈ ఉప ఎన్నిక పునాది కాబోతున్నాదని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా.. కవిత సంచలన ప్రకటన

మొదటిపేజి తరువాయి

చెప్పారు. సామాజిక తెలంగాణ కోసం ఏం చేయాలనే విషయాలను ప్రజల నుండే తెలుసుకుంటామన్నారు. సామాజిక తెలంగాణ అంటే నినాదం కాదు విధానమని వివరించారు. తాము ఉన్నన్ని రోజులు సామాజిక తెలంగాణ కోసం పనిచేస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే గురువులన్నారు. పెద్ద పెద్ద నాయకులను కూడా ప్రజలు ఓడించి ఇంట్లో కూర్చోపెట్టారని గుర్తుచేశారు. ప్రజల దగ్గరికి వెళ్ళి సమస్యలు తెలుసుకుంటామని కవిత అన్నారు.

అది కరెక్ట్ కాదు... కేసీఆర్ ఫోటో లేకుండానే యాత్ర చేస్తామన్నారు కవిత. కేసీఆర్ లేకుండా తెలంగాణ రాలేదని.. అయితే కేసీఆర్ ఫోటో పెట్టుకుంటే నైతికంగా కరెక్ట్ కాదని చెప్పుకొచ్చారు. 'నేను నా తొవ్వ వెతుక్కుంటున్నా' అని అన్నారు కవిత. జాగృతి పెట్టినప్పుడు కూడా కేసీఆర్ ఫోటో పెట్టలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. జాగృతి పెట్టినప్పుడు జయశంకర్ ఫోటో పెట్టామన్నారు. కేసీఆర్‌కు పుట్టడం తన అదృష్టమని.. 'మా దారులు వేరే అయినప్పుడు నా లైన్ నేను తీసుకోవడం కరెక్ట్' అని అన్నారు. కేసీఆర్ ఒక పార్టీకి అధ్యక్షుడిగా ఉన్నారని.. ఆ పార్టీ నుండి తనను సస్పెండ్ చేశారని తెలిపారు. నైతికంగా కరెక్ట్ కాదనే కేసీఆర్ ఫోటో తీసేస్తున్నట్లు వెల్లడించారు. దుర్మార్గుల నుంచి చెట్టును కాపాడేందుకు తీవ్ర ప్రయత్నాలు చేశానని కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు.

కుట్రతో బయిటకు పంపారు...జాగృతి మొదటి నుంచి స్వతంత్రంగా పని చేసిందని.. కేసీఆర్ నుంచి ఒక్క ఆలోచన తీసుకోలేదన్నారు. తాను బీఆర్ఎస్‌లో చేరిన తర్వాత పార్టీతో జాగృతి అనుసంధానంగా పని చేసిందని వివరించారు. తన సస్పెన్షన్‌కు కారణాలను విశ్లేషించుకున్నానని తెలిపారు. పేగులు తెగేదాక తెలంగాణ కోసం కొట్లాడానని అన్నారు. భౌగోళిక తెలంగాణ సాధించుకున్నామని.. సామాజిక తెలంగాణ సాధించుకోలేకపోయామని వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం మాట్లాడడం తప్పా అని ప్రశ్నించారు. ఏదో తప్పు మాట్లాడినట్టు చూపించి కుట్ర చేసి బయటకి పంపారని మండిపడ్డారు.ప్రభుత్వంపై విమర్శలు..ఈ ప్రభుత్వం పట్ల సానుకూలంగా ఉన్న రంగం లేదన్నారు. అనేక సమస్యలు తెలంగాణను పట్టి పీడిస్తున్నాయన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారాన్ని పక్కన పెట్టి ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా పెట్టుకుందని మండిపడ్డారు. ఎనిమిది మంది బీజేపీ ఎంపీలను గెలిపిస్తే ఒక్క రూపాయి కూడా తేలేకపోతున్నారని విమర్శించారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఫలితాలు ఇప్పుడు అందడం లేదని కవిత వ్యాఖ్యలు చేశారు.రాజీనామాపై...'పార్టీ వద్దనుకున్నాక పదవి ఎందుకు. చాలా క్లారిటీతో ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశా. రాజీనామా చేసిన తర్వాత కూడా ఆమోదించడం లేదు. రాజీనామా చేసిన తర్వాత కాంగ్రెస్ రాజకీయం ఏంటో? పార్టీ పెట్టాలో లేదో ఇప్పటికీ క్లారిటీ లేదు. ప్రజలతో మాట్లాడిన తర్వాత నిర్ణయం తీసుకుంటాను. ప్రజలే గురువులు. కాబట్టి ఏం చేయాలో వారినే అడుగుతా. కేసీఆర్‌కు మచ్చ రాకుండా ఉండాలనే ప్రయత్నం చేశాను. కానీ నన్ను ఆ పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. దారులు వేసినప్పుడు ధైర్యం ఉండాలి. బనకచర్ల, గోదావరి జలాలు లాంటి అన్ని అంశాలను మాట్లాడుతాం. యూరియా నుండి బస్సుల దాకా అన్ని రంగాల్లో సమస్యలు ఉన్నాయి. జూబ్లీహిల్స్ చిన్న విషయం. ఉపఎన్నికతో జాగృతికి సంబంధం లేదు' అని కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు.యాత్ర పోస్టర్ విడుదల.. జాగృతి జనం బాట పోస్టర్‌ను కవిత విడుదల చేశారు. పోస్టర్‌పై తెలంగాణ తల్లి, జయశంకర్ ఫోటోలు ఉన్నాయి. కేసీఆర్ ఫోటో లేకుండానే కవిత పోస్టర్‌ను విడుదల చేశారు. అంతేకాకుండా కేసీఆర్ ఫోటో తీసేయడానికి కారణాలు కూడా కవిత మీడియా సమావేశంలో చెప్పుకొచ్చారు.

# కలెక్టర్లతో మంత్రి ఉత్తమ్ సమీక్ష.. ధాన్యం కొనుగోళ్లపై దిశా నిర్దేశం

హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వానాకాలం ధాన్యం కొనుగోళ్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ధాన్యం దిగుబడిలో తెలంగాణ ఆల్ టైం రికార్డ్ సాధించిందని హర్షం వ్యక్తం చేశారు. ఈ వానాకాలంలో రికార్డ్ స్థాయిలో 148.03 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చిందని తెలిపారు. అధిక దిగుబడి, అధిక కొనుగోళ్ల నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.ధాన్యం కొనుగోలులో గత అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు కనీస సౌకార్యాలు కల్పించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించేందుకు ఏర్పాటు చేసుకున్న రవాణా వసతిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

## ఐద్వా మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి




భువనగిరి, రోమింగ్ న్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) భువనగిరి మండల కార్యదర్శి కొండమడుగు నాగమణి డిమాండ్ చేశారు.

బుధవారం ఐద్వా భువనగిరి మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సుందరయ్య భవన్ భువనగిరిలో జరగగా ఈ సందర్భంగా నాగమణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మహిళకు నెలకు 2500 చెల్లిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటి వరకు అమలు చేయలేదని అన్నారు. కళ్యాణలక్ష్మి ద్వారా లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామన్నా హామీని కూడా మరిచారని విమర్శించారు. అన్ని రకాల పెన్షన్స్ కూడా పెంచి ఇస్తామని చెప్పి మాట తప్పారని అన్నారు. గ్యాస్ సబ్సిడీ కూడా అందించడం లేదని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల పైన దాడులు, దౌర్జన్యాలు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని ఆవేదన వెలిబుచ్చారు. మనువాద సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చి భారత రాజ్యాంగంలో ఉన్న మహిళల హక్కులను కాలరాయాలని చూస్తున్నారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా మహిళలు ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని నాగమణి పిలుపునిచ్చారు.

మండల వ్యాప్తంగా గ్రామస్థాయిలో మహిళల సమస్యలను అధ్యయనం చేసి వాటి పరిష్కారం కోసం రానున్న కాలంలో గ్రామ కమిటీల నిర్మాణం ద్వారా ఉద్యమాలు, పోరాటాలు చేపడతామని తెలిపారు. ఈ సమావేశానికి మండల అధ్యక్షురాలు రాసాల నిర్మల అధ్యక్షత వహించగా ఇంకా ఈ సమావేశంలో మండల నాయకురాలు కొండ హైమావతి, అన్నంపట్ల బాలమని తదితరులు పాల్గొన్నారు.

# చిల్లర రాజకీయాలు చేస్తున్నారు..

హైదరాబాద్ - రోమింగ్ న్యూస్

భర్తను కోల్పోయి దుఖంలో ఉన్న ఆడబిడ్డను అవమానించే విధంగా కాంగ్రెస్ మంత్రులు మాట్లాడటం దుర్మార్గమని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావుతీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆశీర్వాదంతో మాగంటి గోపీనాథ్ గెలిచారని తెలిపారు. దురదృష్టవశాత్తూ గోపీనాథ్ చనిపోయారని... ఆ కుటుంబాన్ని జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలిపించాలని కోరారు. మాగంటి గోపీనాథ్‌కి పెళ్లికాని ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారని పేర్కొన్నారు హరీశ్‌రావు. చిల్లర రాజకీయాలు చేస్తున్నారు..భర్తను కోల్పోయిన భార్య, తండ్రిని కోల్పోయిన

పిల్లలు ఎంతో దుఖంలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ఈ సమయంలో కాంగ్రెస్ మంత్రులు మాగంటి సునీత ని అవమానించే విధంగా నానా మాటలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. విజ్ఞత మరిచి, విచక్షణ లేకుండా చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. ప్రజలు విజ్ఞులని.. మంచి, చెడులని ఆలోచిస్తారని తెలిపారు. మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిపించాలని కోరారు హరీశ్‌రావు. ఇవాళ (బుధవారం) జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బీజేపీ) నుంచి బీఆర్ఎస్‌లోకి నేతలు భారీగా చేరారు. హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలకి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. ఒక ఆడబిడ్డను ఆశీర్వదించాలనే పలువురు బీజేపీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారని చెప్పుకొచ్చారు. రాష్ట్రానికి కాంగ్రెస్, బీజేపీ ఏం చేసింది అనేది ఒకసారి ప్రజలు ఆలోచించాలని సూచించారు. తెలంగాణ)కి కాంగ్రెస్, బీజేపీ ద్రోహం చేశాయని విమర్శించారు హరీశ్‌రావు.

పేదల ఇళ్లు కూలగొడుతున్నారు..కాంగ్రెస్, బీజేపీలు చెప్పేదొకటి, చేసేదొకటని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీ మొహబ్బత్‌కి దుకాణ్ అని అంటారని.. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటారని తెలిపారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో జరుగుతోంది ఏమిటి..?.. హైడ్రా పేరిట పేదవారి ఇళ్లు కూలగొట్టడం మొహబ్బత్ దుకాణ్ ఆ..? అని ప్రశ్నించారు. బడా బాబుల ఇళ్లు ఎందుకు కూలగొట్టడం లేదని నిలదీశారు. గరీబోళ్ల ఇల్లు కూలగొట్టి వేల కుటుంబాలను రోడ్డుమీదకి సీఎం రేవంత్‌రెడ్డి తెచ్చారని ధ్వజమెత్తారు. ఈ విషయంలో రేవంత్‌రెడ్డిని రాహుల్ గాంధీ ఎందుకు ప్రశ్నించడం లేదు..? అని ఫైర్ అయ్యారు. రాహుల్ గాంధీ బిహార్‌లో ఓటు చోరీ అంటున్నారని... జూబ్లీహిల్స్ ఎన్నికల్లో రేవంత్‌రెడ్డి మాత్రం ఓటు చోరీ చేస్తుంటే రాహుల్ గాంధీ ఎందుకు మాట్లాడటం లేదని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో రేవంత్‌రెడ్డి ఓటు చోరీ చేయకుండా నిజాయితీగా ఉండాలని చెప్పాల్సిన బాధ్యత రాహుల్ గాంధీకి లేదా అని ప్రశ్నించారు హరీశ్‌రావు.

కాంగ్రెస్ దొంగ ఓట్లని కూడగట్టింది..'జూబ్లీహిల్స్‌లో భర్తను కోల్పోయిన సునీతని ఒడగొట్టాలని.. 20 వేల దొంగ ఓట్లను కాంగ్రెస్ కూడగట్టింది. మహిళలకు నెలకు రూ.2,500 ఇస్తామని అన్నారు. ప్రతి అక్కకు, చెల్లెకు కాంగ్రెస్ రూ.55,000 బాకీ పడింది. జూబ్లీహిల్స్‌లో మహిళలకు ఒక్కొక్కరికీ రూ.55,000 ఇచ్చి రేవంత్‌రెడ్డి సర్కార్ ఓటు అడగాలి. వృద్ధులకు రూ.4,000 పెన్షన్ ఇస్తా అన్నారని.. ఇవ్వకుండా మోసం చేశారు. ఒక అవ్వకు, తాతకు రూ.44,000 రేవంత్‌రెడ్డి బాకీపడ్డారు. రేవంత్‌రెడ్డి చేసిందేముంది.. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టుడు తప్పా. కేసీఆర్ ప్రతి బస్తీకి బస్తీ దవాఖాన పెట్టారు. హైదరాబాద్‌లో 350 బస్తీ దవాఖానాలని కేసీఆర్ ఏర్పాటు చేశారు. కేసీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాల్లో రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత కనీసం మందులు ఇవ్వలేని పరిస్థితి. బీఆర్ఎస్ హయాంలో గర్భిణులు డెలివరీకి పోతే ప్రభుత్వ ఆస్పత్రిలో డెలివరీ చేసి కేసీఆర్ కిట్ ఇచ్చి ఆటోలో ఇంటికాడ దిగబెట్టాం. రేవంత్‌రెడ్డి సర్కార్‌లో బతుకమ్మ చీరలు, దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు ఇవ్వట్లేదు. కేసీఆర్ హయాంలో 20,000 లీటర్ల నీళ్లు ఉచితంగా ఇస్తే.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి నల్లా బిల్లు వసూలు చేస్తున్నారు. కేసీఆర్ హయాంలో గరీబోళ్లకి నీళ్లు ఉచితంగా ఇచ్చాం. భాగ్యనగరంలో నల్లా సమస్యలు పెరిగాయి. అధికారులు నల్లా బిల్లులు వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్‌ని జూబ్లీహిల్స్ ఎన్నికలో ఓడిస్తేనే బుద్ధి వస్తుంది' అని హరీశ్‌రావు విమర్శించారు.

బనకచర్ల ప్రాజెక్టుకి బీజేపీ మద్దతు.. 'తెలంగాణలో ఆరు గ్యారెంటీలని 100 రోజుల్లో అమలు చేస్తామని సోనియా గాంధీ (, రాహుల్ గాంధీతో చెప్పించారు. ఇప్పుడు ఆరు గ్యారెంటీలని పూర్తిగా అమలు చేయడం లేదు. చదువుకున్న పిల్లలని, అవ్వ తాతలని, నిరుద్యోగులను, మహిళలను కాంగ్రెస్ మోసం చేసింది. జూబ్లీహిల్స్‌లో బీజేపీకి డిపాజిట్ రావడమే కష్టం. భర్తను కోల్పోయిన ఆడబిడ్డను మీరందరూ దీవించాలి. బీజేపీ సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటుంది. కానీ గోదావరి పుష్కరాలకు.. ఆంధ్రప్రదేశ్‌కి రూ.100కోట్లు ఇచ్చి తెలంగాణకు గుండు సున్నా ఇచ్చింది. ఇది సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ ఎలా అవుతోంది..?. తెలంగాణ నీటిని దోపిడీ చేసే బనకచర్ల ప్రాజెక్టుకి బీజేపీ ప్రభుత్వం మద్దతిస్తోంది. అనుమతులు ఇస్తోంది. తెలంగాణకు ఏమి ఇస్తున్నారో బీజేపీ నాయకులు చెప్పాలి. దేశంలో 157 మెడికల్ కాలేజీలు ప్రకటిస్తే ఒక్క మెడికల్ కాలేజీని కూడా తెలంగాణకు ఇవ్వలేదు. ఆంధ్రప్రదేశ్‌కి బడ్జెట్‌లో ప్రత్యేక ప్యాకేజీలు ఇచ్చిన.. తెలంగాణకు పది పైసలు కూడా మోదీ ప్రభుత్వం ఇవ్వలేదు' అని ధ్వజమెత్తారు హరీశ్‌రావు.

తెలంగాణకు బీజేపీ అన్యాయం.. 'తెలంగాణలో బీజేపీకి 8 ఎంపీలను గెలిపిస్తే.. రాష్ట్రానికి మీరు చేసిన మంచి ఇదేనా. గోధుమలకు రూ.2,585, వడ్లకు రూ.2,369 ఇస్తున్నారని... గోధుమలకు ఓ నీతి వడ్లకు మరో నీతి ఉంటుందా..?. ఉత్తర భారతదేశంలో అయినా తెలంగాణలో అయినా రైతు రైతే. 2014లో బీజేపీ అధికారంలో వచ్చిన నాడు గోధుమలకు, వడ్లకు రూ.1400 మద్దతు ధర ఉండేది. గోధుమలకు మద్దతు ధర పెంచి వడ్లకు పెంచకపోవడం తెలంగాణ రైతులకు అన్యాయం చేయడమే. సబ్ కా సాత్.. సబ్ కా వికాస్ అంటే గోధుమలు పండించే రైతైనా వడ్లు పండించే రైతైనా రైతే. వడ్లు పండించడం తెలంగాణ రైతులకు శాపమా. ఇలా అన్ని విషయాల్లో బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తోంది. తెలంగాణ గొంతు నొక్కడంలో కాంగ్రెస్, బీజేపీ దొందూ దొందే. కేసీఆర్ హయాంలో హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పెరిగింది. ఆడపిల్ల పెళ్లికి కల్యాణలక్ష్మి, గర్భిణులకి కేసీఆర్ కిట్టు ఇచ్చాం. రూ.2000ల పెన్షన్ ఇచ్చి అవ్వాతాతల గౌరవం పెంచాం. షీ టీమ్స్‌తో ఆడపిల్లల భద్రత పెంచాం. కాంగ్రెస్‌వి మొసలి కన్నీళ్లు, ఆపద మొక్కులు తప్పా ప్రజల సంక్షేమం పట్టదు. కాంగ్రెస్‌కి నిజాయితీ ఉంటే బాకీ కార్డు పంపిస్తాం. మీరు పడ్డ బాకీని చెల్లించి జూబ్లీహిల్స్‌లో ఓటు అడగాలి' అని పేర్కొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
16 అక్టోబర్ 2025





## వాసవీయన్ చీకటిమల్ల రాములకు

# ఘన సన్మానం



**భువనగిరి, రోమింగ్ న్యూస్:**

వాసవి క్లబ్ మాజీ జోన్ చైర్మన్, ఐవిఎఫ్ పట్టణ అధ్యక్షులు, హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయ ఆర్గనైజింగ్ సెక్రటరీ, నంది అవార్డు గ్రహీత, చీకటిమల్ల రాములు గురుస్వామి గారి జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న %×ఎఖీ% రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ %ణతీ% వంగపల్లి అంజయ్య స్వామి గారు,పాల్గొన్నారు, వాసవి క్లబ్ సభ్యులు, %×ఎఖీ% సభ్యులు ఫ్రూట్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, ఇట్టి కార్యక్రమం లో జిల్లా వాణిజ్య శాఖ అధ్యక్షులు కుకుటపు చంద్రశేఖర్ జిల్లా నాయకులు పడకంటి సందీప్ ,మంచుకొండ వినోద్, అర్థం నవీన్, వాసవి క్లబ్ రీజియన్ చైర్మన్ తాటిపల్లి రవీందర్,జోన్ చైర్మన్ ఆకుల రమేష్,మాజీ అధ్యక్షులు పాలకుర్తి వేణుమాధవ్ కార్యదర్శులు బిజ్యాల శ్రీనివాస్,బచ్చు రమేష్, కోశాధికారి జంగాల హనుమంతరావు,కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సాల్వేరు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## శివరాత్రి యాదగిరికి లీడ్ ఇండియా అవార్డు




**హైదరాబాద్, రోమింగ్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జీష్ణుదేవ్ వర్మ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ రాష్ట్ర అవార్డును డా.శివరాత్రి యాదగిరి అందుకున్నారు. లీడ్ ఇండియా 2025 ఉత్తమ అధ్యాపాక పురస్కారం ను ప్రధానోస్తవం ఈ రోజు మధ్యాహ్నం రవీంద్ర భారతిలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రానికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జీష్ణుదేవ్ వర్మ పాల్గోనడం జరిగింది. ఇండియా 2025 తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉత్తమ అధ్యాపక అవార్డు ను మగ్దుంనగర్లోని చైతన్య విద్యా నికేతన్ హైస్కూల్ చైర్మన్ తెలంగాణ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షులు డా.శివరాత్రి యాదగిరి గవర్నర్ చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.ఈ కార్యక్రమములో లీడ్ భారత నిర్వాహకులు సుదర్శన్ ఆచార్య . మంత్రి వర్యులు దుద్దిల శ్రీధర్ బాబు, సంతోష్ రెడ్డి %మీాజ% మల్కా కొమురయ్య పాల్గోనడం జరిగింది.

## జర్నలిస్టుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత



**త్వరలో అక్రిడిటేషన్ పాలసీ**

**రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి**

**పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

రొమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాత్రికేయుల కోసం ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన జర్నలిస్టులకు అందేలా విధి విధానాలను రూపొందిస్తున్నామని తెలిపారు.బుధవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి, సమాచార పౌరసంబంధాల శాఖ కమీషనర్ సిహెచ్. ప్రియాంక, సిపిఆర్వో మల్సూర్ తో కలిసి అక్రిడిటేషన్ పాలసీపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన జర్నలిస్టుల గౌరవాన్ని కాపాడేవిధంగా శాస్త్రీయ పద్ధతిలో అక్రిడిటేషన్ పాలసీ ఉండాలని అధికారులను ఆదేశించారు.వీలైనంత త్వరగా అక్రిడిటేషన్ కార్డులను జారీ చేయడానికి ఈనెల చివరినాటికి పాలసీ విధివిధానాలను కొలిక్కితీసుకురావాలని ఆదేశించారు.

## బొమ్మలరామారంలో పురాతన పశు వైద్యశాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**బొమ్మలరామారం, రోమింగ్ న్యూస్:**

బొమ్మల రామారం మండల కేంద్రంలో ఉన్న పురాతన పశువుల వైద్యశాలనుయాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు పరిశీలించారు, అనంతరం గ్రామంలో పాత బస్టాండ్ ని పరిశీలించారు, పురాతన జూనియర్ కళాశాల బిల్డింగ్ పరిశీలించారు , ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే గారితో సంప్రదించి కొత్త బస్టాండ్ నిర్మాణం పనులకు ప్రతిపాదనలు పంపిస్తా అన్నారు,మండల కేంద్రంలో స్థానికుల కోరిక మేరకు మురుగునీటి కాలువ పూర్తిగా లేక ఇండ్ల మధ్యలో ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని చెప్పడంతో స్థానిక తహసీల్దార్ తో వెంటనే పరిష్కరించాలి అని తెలిపారు.

## పశుసంపదను సంరక్షించుకోవడం అందరి బాధ్యత

### - ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**

రైతులకు వెన్నుముక వంటి పశుసంపదను కాపాడుకోవడం అందరి బాధ్యత అని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్కొన్నారు. యాదగిరిగుట్ట మండలం చొల్లేరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పశు వులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అగ్రికల్చర్ అధికారులు, వెటర్నరీ డాక్టర్లు రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. పాల ఉత్పత్తిలో ఆలేరు అగ్రస్థానంలో ఉందని, ఇందుకు కారణమైన పాడి ఆవులు, గేదెలను సంరక్షించుకోవడం అందరి కర్తవ్యం అని పేర్కొన్నారు. గాలి కుంటు వ్యాధి అనేది అంటువ్యాధి లాంటిదని, ఒక దొడ్డిలోనే ఒక పశువుకు వ్యాధి సోకితే అది క్రమేనా మిగతా పశువులకు సోకి మిగతా దొడ్లలో ఉన్న పశువులకు సైతం వ్యాపిస్తుందని తెలిపారు. టీకాలతోనే గాలి కుంటు వ్యాధిని నివారించవచ్చన్న ఆయన.. ప్రభుత్వం అందించే టీకాలను పశువులకు ఇప్పించి సద్వినియోగం చేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తోటకూరి బీరయ్య, మాజీ ఎంపీటీసీ కొక్కలకొండ అరుణ, జిల్లా వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ జానయ్య, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, తుర్కపల్లి రాంచంద్రారెడ్డి, రాజాపేట చంద్రారెడ్డి, మల్లాపురం ప్రగతి, యాదగిరిగుట్ట శివరామకృష్ణ తదితరులు ఉన్నారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
16 అక్టోబర్ 2025




## జీపీవోలు నిత్యం గ్రామాల్లో
# అందుబాటులో ఉండాలి



**– యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**
ప్రభుత్వం నూతనంగా నియమించిన గ్రామ పాలన అధికారులు(జీపీవోలు) నిత్యం గ్రామాల్లో ఉంటూ రైతులకు ఎల్లప్పు డూ అందుబాటులో ఉండాలని యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు సూచించారు. బుధవారం బొమ్మల రామారం తహశీల్దార్ కార్యాలయంలో ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జీపీవోలు రైతుల భూసమస్యల పరిష్కారం కోసం క్షేత్రసా ్థయిలో పరిశీలించాలన్నారు. మిస్సింగ్ సర్వే నంబర్లు, ప్రాంతాల మార్పు, ప్రభుత్వ భూములు, సాదాబైనామా, ఫారెస్ట్ భూ ములు, హద్దుల నిర్ధారణకు సంబంధించి భూభారతి రెవెన్యూ సదస్సులో పొందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. కుల, ఆదాయ, మరణ ధృవీకరణ పత్రాలను పెండింగ్ లో పెట్టకుండా, ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. అనంతరం బొమ్మలరామారం మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇంది రమ్మ ఇండ్ల పనులను క్షేత్రస్థాయిలో తిరిగి పరిశీలిౌచారు. ఎన్ని ఇండ్లు మంజూరయ్యాయి.? ఎన్ని నిర్మాణంలో ఉన్నాయి.? ఎన్ని కంప్లీట్ అయ్యాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు.

నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాస్ రావు, రెవెన్యూ, హౌసింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులు తదితరులు ఉన్నారు.

## సోలార్ విద్యుత్ రంగంలో
# జపాన్ అద్భుత ఆవిష్కరణ..



టెక్నాలజీ.. ఈ పేరు చెబితే చాలు.. మనకు ముందుగా గుర్తుకు వచ్చేది జపాన్. ప్రపంచ దేశాలతో పోలిస్తే వీరు సాంకేతిక రంగంలో 50 ఏళ్లు ముందుంటారనే చెప్పవచ్చు. అమెరికా అణుబాంబు దాడి తరువాత భారీ ఎత్తున నష్టపోయినప్పటికీ అంతే వేగంగా పుంజుకుని, చిన్న దేశమైనా బలమైన ఆర్థిక వ్యవస్థగా మారిన తీరు ఇతర దేశాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది. జపాన్ దేశవాసులు అనేక రంగాల్లో సాధిస్తున్న ప్రగతికి ప్రపంచం నివ్వెరపోతూనే ఉంది. తాజాగా వారు విద్యుత్ రంగంలోనూ మరో అద్భుతమైన ఆవిష్కరణ చేశారు. దీంతో రానున్న రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి.

పరిష్కారం కనుగొన్న జపాన్..ప్రపంచ వ్యాప్తంగా ఏటా జనాభా భారీ ఎత్తున పెరుగుతున్న విషయం తెలిసిందే. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పౌరులకు సదుపాయాలను కల్పించడంలో ప్రపంచ దేశాలు శ్రమిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా జనాభా అవసరాలకు తగినట్లుగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ప్రపంచ దేశాలకు కష్టంగా మారింది. జపాన్ కూడా ఈ రంగంలో పెను సవాళ్లనే ఎదుర్కొంటోంది. 2011లో వచ్చిన సునామి కారణంగా ఆ దేశం భారీ ఎత్తున నష్టపోయింది. ఫుకుషిమా న్యూక్లియర్ రియాక్టర్ పూర్తిగా ధ్వంసమైంది. దీంతో పెరుగుతున్న జనాభా అవసరాలకు తగినట్లుగా విద్యుత్ ను ఉత్పత్తి చేయడం జపాన్‌కు సవాల్‌గా మారింది. అయితే ఇందుకు గాను ఆ దేశం ఎక్కువగా సోలార్ విద్యుత్‌పై ఆధార పడింది. కానీ సోలార్ పవర్ ప్లాంట్లను పెట్టాలంటే భారీ ఎత్తున స్థలం అవసరం. అయితే ఇందుకు కూడా జపాన్ పరిష్కారాన్ని కనుగొంది.

ఏమిటీ.. పెరోవ్‌స్కైట్ సెల్స్..?సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో వాడే ప్యానెల్స్‌లో సిలికాన్ అనే పదార్థాన్ని ఉపయోగిస్తారు. అయితే దీని కన్నా మరింత మెరుగైన సింథటిక్ మినరల్ ను జపాన్ సైంటిస్టులు తాజాగా అభివృద్ధి చేశారు. %జూవతీ–శీజంఎ్ఙవ% (పెరోవ్‌స్కైట్) అని పిలవబడుతున్న ఈ పదార్థం స్ఫటిక నిర్మాణాన్ని పోలి ఉంటుంది. ఇది సిలికాన్ కన్నా చాలా తేలిగ్గా మరింత సౌకర్యవంతంగా వంగే గుణాన్ని కలిగి ఉంటుంది. సిలికాన్ కన్నా పెరోవ్‌స్కైట్ 43 శాతం సమర్థవంతంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. సిలికాన్ కన్నా పెరోవ్‌స్కైట్ సెల్స్ 29 శాతం అదనంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవు. ఇవి 20 న్యూక్లియర్ రియాక్టర్‌లతో సమానమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం జపాన్ అంతటా సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో పెరోవ్‌స్కైట్ సెల్స్‌ను వాడడం మొదలు పెట్టారు.

ప్రపంచ దేశాలకు మార్గం..అందులో భాగంగానే 2040 వరకు పెరోవ్‌స్కైట్ సెల్స్ సహాయంతో ఏకంగా 20 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో 2050 వరకు కర్బన ఉద్గారాలను పూర్తిగా సున్నా స్థాయికి తెచ్చే మిషన్ విజయవంతంగా పూర్తవుతుందని భావిస్తున్నారు. సోలార్ విద్యుత్ రంగంలో జపాన్ చేసిన ఈ ఆవిష్కరణ మూలంగా తక్కువ స్థలంలోనే ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు వీలు కలుగుతుంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా భారీ ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కూడా ఇది మార్గాన్ని సుగమం చేస్తుంది. పునరుత్పాదక విద్యుత్ రంగంలో జపాన్ చేసిన ఈ ఆవిష్కరణ ప్రపంచ దేశాలకు మార్గం చూపిస్తుందని భావిస్తున్నారు.


టెక్నాలజీ.. ఈ పేరు చెబితే చాలు.. మనకు ముందుగా గుర్తుకు వచ్చేది జపాన్. ప్రపంచ దేశాలతో పోలిస్తే వీరు సాంకేతిక రంగంలో 50 ఏళ్లు ముందుంటారనే చెప్పవచ్చు. అమెరికా అణుబాంబు దాడి తరువాత భారీ ఎత్తున నష్టపోయినప్పటికీ అంతే వేగంగా పుంజుకుని, చిన్న దేశమైనా బలమైన ఆర్థిక వ్యవస్థగా మారిన తీరు ఇతర దేశాలకు ఆదర్శప్రాయంగా నిలుస్తుంది. జపాన్ దేశవాసులు అనేక రంగాల్లో సాధిస్తున్న ప్రగతికి ప్రపంచం నివ్వెరపోతూనే ఉంది. తాజాగా వారు విద్యుత్ రంగంలోనూ మరో అద్భుతమైన ఆవిష్కరణ చేశారు. దీంతో రానున్న రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా విద్యుత్ రంగంలో విప్లవాత్మక మార్పులు రానున్నాయి.

పరిష్కారం కనుగొన్న జపాన్..

ప్రపంచ వ్యాప్తంగా ఏటా జనాభా భారీ ఎత్తున పెరుగుతున్న విషయం తెలిసిందే. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పౌరులకు సదుపాయాలను కల్పించడంలో ప్రపంచ దేశాలు శ్రమిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా జనాభా అవసరాలకు తగినట్లుగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం ప్రపంచ దేశాలకు కష్టంగా మారింది. జపాన్ కూడా ఈ రంగంలో పెను సవాళ్లనే ఎదుర్కొంటోంది. 2011లో వచ్చిన సునామి కారణంగా ఆ దేశం భారీ ఎత్తున నష్టపోయింది. ఫుకుషిమా న్యూక్లియర్ రియాక్టర్ పూర్తిగా ధ్వంసమైంది. దీంతో పెరుగుతున్న జనాభా అవసరాలకు తగినట్లుగా విద్యుత్ ను ఉత్పత్తి చేయడం జపాన్‌కు సవాల్‌గా మారింది. అయితే ఇందుకు గాను ఆ దేశం ఎక్కువగా సోలార్ విద్యుత్‌పై ఆధార పడింది. కానీ సోలార్ పవర్ ప్లాంట్లను పెట్టాలంటే భారీ ఎత్తున స్థలం అవసరం. అయితే ఇందుకు కూడా జపాన్ పరిష్కారాన్ని కనుగొంది.

ఏమిటీ.. పెరోవ్‌స్కైట్ సెల్స్..?సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో వాడే ప్యానెల్స్‌లో సిలికాన్ అనే పదార్థాన్ని ఉపయోగిస్తారు. అయితే దీని కన్నా మరింత మెరుగైన సింథటిక్ మినరల్ ను జపాన్ సైంటిస్టులు తాజాగా అభివృద్ధి చేశారు. %జూవతీ–శీజంఎ్ఙవ% (పెరోవ్‌స్కైట్) అని పిలవబడుతున్న ఈ పదార్థం స్ఫటిక నిర్మాణాన్ని పోలి ఉంటుంది. ఇది సిలికాన్ కన్నా చాలా తేలిగ్గా మరింత సౌకర్యవంతంగా వంగే గుణాన్ని కలిగి ఉంటుంది. సిలికాన్ కన్నా పెరోవ్‌స్కైట్ 43 శాతం సమర్థవంతంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తుంది. సిలికాన్ కన్నా పెరోవ్‌స్కైట్ సెల్స్ 29 శాతం అదనంగా విద్యుత్‌ను ఉత్పత్తి చేయగలవు. ఇవి 20 న్యూక్లియర్ రియాక్టర్‌లతో సమానమైన విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయని సైంటిస్టులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం జపాన్ అంతటా సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో పెరోవ్‌స్కైట్ సెల్స్‌ను వాడడం మొదలు పెట్టారు.

ప్రపంచ దేశాలకు మార్గం..అందులో భాగంగానే 2040 వరకు పెరోవ్‌స్కైట్ సెల్స్ సహాయంతో ఏకంగా 20 గిగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని జపాన్ లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో 2050 వరకు కర్బన ఉద్గారాలను పూర్తిగా సున్నా స్థాయికి తెచ్చే మిషన్ విజయవంతంగా పూర్తవుతుందని భావిస్తున్నారు. సోలార్ విద్యుత్ రంగంలో జపాన్ చేసిన ఈ ఆవిష్కరణ మూలంగా తక్కువ స్థలంలోనే ఎక్కువ విద్యుత్‌ను ఉత్పత్తి చేసేందుకు వీలు కలుగుతుంది. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా భారీ ఎత్తున విద్యుత్ ఉత్పత్తికి కూడా ఇది మార్గాన్ని సుగమం చేస్తుంది. పునరుత్పాదక విద్యుత్ రంగంలో జపాన్ చేసిన ఈ ఆవిష్కరణ ప్రపంచ దేశాలకు మార్గం చూపిస్తుందని భావిస్తున్నారు.


## ప్రభుత్వ స్కూళ్లలోని సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

**– 'బీఎస్ఆర్ ఫౌండేషన్' చైర్మన్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీర్ల శంకర్**



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**
ప్రభుత్వ స్కూళ్లలో ఉన్న సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉత్తమ ఫలితాలు సాధించాలని 'బీఎస్ఆర్ ఫౌండేషన్' చైర్మన్, మాజీ సర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్యే అయిలయ్య సోదరుడు బీర్ల శంకర్ సూచించారు. బుధవారం యాదగిరిగుట్ట మండలం దాతరుపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు సైకిళ్ళను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దూరప్రాంత విద్యార్థినిలు స్కూల్ కు ప్రతిరోజూ నడుచుకుంటూ వస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, అందుకే తమ 'బీఎస్ఆర్ ఫౌండేషన్' ఆధ్వర్యంలో సైకిళ్ళను ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. ఇక సకల సదుపాయాలు, క్వాలిఫైడ్ టీచర్లు ఉన్న ప్రభుత్వ స్కూళ్లలోనే పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని, పైపైకి హంగు ఆర్భాటాలు ప్రదర్శించే ప్రైవేట్ స్కూళ్లలో పిల్లలను చేర్చి డబ్బులు వృథా చేసుకోవద్దని పేరెంట్స్ కు సూచించారు. ప్రైవేట్ స్కూళ్లకు ధీటుగా అన్ని రకాల సదుపాయాలు, సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ స్కూళ్లలో నాణ్యమైన విద్యకు సంబంధించిన అన్ని రకాల సౌకర్యాలు, స్టడీ మెటీరియల్ తో పాటు ఉన్నత విద్యను అభ్యసించిన సుదీర్ఘ అనుభవం ఉన్న టీచర్లు అందుబాటులో ఉన్నారని చెప్పారు. ప్రైవేట్ స్కూళ్ల యజమానులు పెట్టే ప్రలోభాలకు లొంగి మోసపోవద్దని పేరెంట్స్ కు సూచించారు. పిల్లలకు విద్యకు సంబంధించి స్కూల్ దశలోనే పటిష్టమైన పునాది ఏర్పడుతుందని, అది ప్రభుత్వ స్కూళ్ల వల్లే సాధ్యం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్తు కల్పించి ఉన్నతస్థాయిలో చూడాలన్నదే తన సంకల్పమన్నారు. ప్రభుత్వ స్కూళ్లలో ఉన్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని.. విద్యార్థులంతా పోటీ పడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చీర శ్రీశైలం, మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, కాంగ్రెస్ అధ్యక్షుడు బంగారపు బిక్షపతి, మాజీ కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా నాయకుడు ఎరుకల హేమేందర్ గౌడ్, స్కూల్ స్టాఫ్, స్టూడెంట్స్, పేరెంట్స్ తదితరులు ఉన్నారు.

# నారసింహుడి సేవలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే



**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**
యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామిని హైదరాబాద్ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ బుధవారం దర్శించుకున్నారు. ఫ్యామిలీతో కలిసి గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని ప్రధానాలయ ముఖ మంటపంలో స్వామివారి ఉత్సవమూర్తులకు అష్టోత్తర పూజలు నిర్వహించారు. మొదట ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి దర్శనం కల్పించారు. అనంతరం ఆశీర్వచన మండపంలో అర్చకులు, వేదపండితులు వేదాశీర్వచనం చేయగా.. ఆలయ అధికారులు లడ్డూప్రసాదం, స్వామివారి శేషవస్త్రాలు అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఫ్యామిలీతో కలిసి స్వయంభూ నారసింహుడిని దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రజలంతా పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ పరిధిలో డ్రోన్లపై నిషేధం

**హైదరాబాద్ –రోమింగ్ న్యూస్:**
శంషాబాద్ విమానాశ్రయానికి పది కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లను ఉపయోగించడంపై నిషేధం విధించినట్టు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. జూన్ 9 వరకు ఈ నిషేధం విధించినట్టు సీపీ వెల్లడించారు. భారత్, పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతల వేళ హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయం పరిధిలో డ్రోన్ల వినియోగంపై నిషేధం విధించారు. శంషాబాద్ విమానాశ్రయానికి పది కిలోమీటర్ల పరిధిలో డ్రోన్లను ఉపయోగించడంపై నిషేధం విధించినట్టు సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి వెల్లడించారు. ప్రయాణికుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు సీపీ తెలిపారు. జూన్ 9 వరకు ఈ నిషేధం విధించినట్టు సీపీ వెల్లడించారు డ్రోన్ల వినియోగంతో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడంపై కూడా నిషేధం విధించినట్టు హైదరాబాద్ సీపీ మహంతి తెలిపారు. హైదరాబాద్, సికింద్రాబాద్ పరిధిలోని బహిరంగ ప్రదేశాలు, కంటోన్మెంట్ ప్రాంతాల్లో బాణాసంచా కాల్చడంపై నిషేధం విధించారు. ఆకస్మిక శబ్దాలు, భారీ ధ్వనులతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయవద్దని సూచించారు. ఈ నిబంధనలను ప్రజలందరూ అర్థం చేసుకుని పాటించాలని, ఒకవేళ ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
16 అక్టోబర్ 2025





# ఉప్పు నీటిలో కరిగే ప్లాస్టిక్..
## అభివృద్ధి చేసిన జపాన్ శాస్త్రవేత్తలు



టోక్యో: జపాన్ శాస్త్రవేత్తలు కొత్త రకం ప్లాస్టిక్‌ను అభివృద్ధి చేశారు. దీనిని ఉపయోగించుకునే సమయంలో అది దృఢంగానే ఉంటుంది. కానీ అవసరం తీరిపోయిన తర్వాత దానిని ఉప్పు నీటిలో వేస్తే, వేగంగా కరిగిపోతుంది. హానికరం కానటువంటి మిశ్రమాలుగా విడిపోతుంది. దీని ప్రభావం పర్యావరణంపై తక్కువగా ఉంటుంది. ఆర్ఐకేఈఎన్ సెంటర్ ఫర్ ఎమర్జెంట్ మాటర్ సైన్స్‌లోని రీసెర్చర్ టకుజో అయిడా నేతృత్వంలోని బృందం ఈ ప్లాస్టిక్‌ను అభివృద్ధి చేసింది. భూమిలో కాని, నీటిలో కాని కరగని ప్లాస్టిక్స్‌తో ఏర్పడుతున్న సమస్యను పరిష్కరించడం కోసం ఈ బృందం సుప్రా మాలిక్యులర్ ప్లాస్టిక్స్‌తో ప్రయోగాలు చేసింది. క్రాస్-లింక్డ్ సాల్ట్ బ్రిడ్జెస్‌గా ఏర్పడే రెండు అయానిక్ మోనోమర్స్‌ను కలిపింది. రెండు మోనోమర్లను మిశ్రమం చేయడం ద్వారా ఈ కొత్త ప్లాస్టిక్స్‌ను అభివృద్ధి చేశారు.

# కంచ గచ్చిబౌలికి కేంద్ర సాధికార కమిటీ రాక

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

సుప్రీం కోర్టు ఏర్పాటు చేసిన కేంద్ర సాధికార కమిటీ (సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ- పర్యావరణ మందింపు కమిటీ) గురువారం కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించనుంది. ఈ మేరకు కమిటీ బుధవారం సాయంత్రం హైదరాబాద్ చేరుకుంది. కమిటీ రెండు రోజుల పాటు నగరంలో పర్యటించనుంది. పర్యావరణ, అటవీ శాఖల సాధికార కమిటీ ఛైర్మన్ సిద్ధాంత దాస్.. సాధికార కమిటీకీ ఛైర్మన్‌గా వ్యవహరిస్తుండగా, సీపీ గోయల్, సునిల్ లిమయి, జేఆర్ భట్ సభ్యులుగా ఉన్నారు. తాజ్‌కృష్ణా హోటల్‌లో బసచేసిన ఈ కమిటీ గురువారం ఉదయం 9 గంటలకు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చేరుకుంటుంది. అనంతరం కంచ గచ్చిబౌలి భూములను క్షేత్ర స్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులపై అధ్యయనం చేయనుంది. రెండో రోజు పర్యావరణ చట్టాల ఉల్లంఘనపై అభ్యంతరాలు వ్యక్తం చేసిన సంస్థలు, ఎన్జీవోలు, విద్యార్థులతో చర్చించనుంది. అటవీ శాఖ అధికారుల నుంచి అనుమతి లేకుండా అభివృద్ధి కార్యకలాపాల పేరుతో కంచ గచ్చిబౌలిలో ప్రభుత్వం చెట్లను తొలగిస్తుందంటూ వచ్చిన ఫిర్యాదులపై మార్చి 31వ తేదీన సుప్రీం కోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రానికి వచ్చిన కేంద్ర సాధికార కమిటీ నివేదిక అత్యంత కీలకం కానుంది. బుధవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించారు. కమిటీ పర్యటనకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

# ఈదండి.. ఆడండి..

**కేపీహెచ్‌బీలో అందుబాటులోకి ఇండోర్ స్టేడియం**
**- తక్కువ ఫీజుతో స్విమ్మింగ్, షటిల్ బ్యాడ్మింటన్**
**- ప్రస్తుతం పురుషులకే**
**- త్వరలో పిల్లలు, మహిళలకు స్విమ్మింగ్ అవకాశం**

**హైదరాబాద్ - నేటి కేసరి ప్రతినిధి**

కేపీహెచ్‌బీలో క్రీడాభిమానులకు ఇదొక శుభవార్త. అతి తక్కువ ఫీజులతో అందుబాటులోకి వచ్చిన ఇండోర్ స్టేడియం ఇప్పుడు స్విమ్మింగ్, షటిల్ బ్మాడ్మింటన్ వంటి ఆటలకు కేంద్రంగా మారింది. ప్రస్తుతం స్విమ్మింగ్ అవకాశం పురుషులకు మాత్రమే ఉన్నా.. త్వరలోనే మహిళలు, పిల్లలు కూడా అవకాశం కల్పిస్తామని స్టేడియం నిర్వాహకులు చెబుతున్నారు. అందుబాటు లోకి స్విమ్మింగ్‌పూల్, బ్మాడ్మింటన్..కే కపీహెచ్‌బీ ఆరోఫేజ్‌లోని జీహెచ్ఎంసీ ఇండోర్ స్టేడియంలో స్విమ్మింగ్‌పూల్, షటిల్ బ్మాడ్మింటన్ ఆడే అవకాశం ఉంది. గంటకు 50 మంది స్విమ్మింగ్, ఒక్కో బ్మాడ్మింటన్ కోర్టులో గంటకు ఆరుగురు చొప్పున నాలుగు కోర్టుల్లో కలిపి 24 మంది ఆడవచ్చు. ఐదేళ్లుగా ప్రైవేటుతో నడిచిన కేంద్రాన్ని గత నెలలో జీహెచ్ఎంసీ స్వాధీనం చేసుకుంది. ప్రస్తుతం ఇందులో ఫీజులు చాలా తక్కువగా ఉన్నాయి. స్విమ్మింగ్‌కు నెలకు రూ.500, షటిల్ బ్యాడ్మింటన్‌కు రూ.1000గా నిర్ణయించారు. రోజూ ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు స్విమ్మింగ్, సాయంత్రం 7 నుంచి 9 వరకు పెద్దలు షటిల్ బ్మాడ్మింటన్ ఆడుకోవచ్చు. ప్రతి సోమవారం స్టేడియానికి సెలవు ఉంటుంది.

స్టేడియానికి వచ్చే వారికి వాహనాలు పార్కింగ్ చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బంది ఉండదు. ప్రస్తుతం స్విమ్మింగ్‌పూల్‌లో పురుషులకు మాత్రమే అవకాశం కల్పించారు. అతి త్వరలో పిల్లలు, మహిళలకు అవకాశం కల్పిస్తామని నిర్వాహకులు చెబుతున్నారు. చిన్నారులకు ఈత నేర్పడం కోసం ప్రత్యేకంగా కోచ్‌లను నియమిస్తామని పేర్కొంటున్నారు. స్టేడియాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. ప్రస్తుతం ఈ స్టేడియం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో నడుస్తోంది. గతంలో అధిక చార్జీలు ఉండేవి. ప్రస్తుతం అందులో నాలుగోవంతు చెల్లిస్తే సరిపోతుంది. స్విమ్మింగ్ చేయాలనుకునే వారు, షటిల్ బ్మాడ్మింటన్ ఆడాలనుకునే వారికి ఇది మంచి అవకాశం. కేపీహెచ్‌బీ పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.





# పెద్ద కష్టమే వచ్చిందిగా..

బీజింగ్, సెప్టెంబర్ 03: చైనాలోని తియాన్‌జిన్ నగరం వేదికగా షాంఘై సహకార సదస్సు (ఎస్‌సీఓ) జరిగింది. ఈ సదస్సుకు తొమ్మిది దేశాలకు చెందిన నేతలు హాజరయ్యారు. అయితే ఈ సదస్సు కోసం హాజరైన నేతలు..

వివిధ దేశాల నేతలతో సమావేశం కావడం పరిపాటి అన్న సంగతి అందరికి తెలిసిందే. ఈ సందర్భంగా ఒక ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. రష్యా దేశాధ్యక్షుడు పుతిన్‌తో పాక్ ప్రధాని షహబాష్ షరీఫ్ సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాట్లాడుతున్నప్పుడు పాక్ ప్రధాని షరీఫ్ చెవికి ఉన్నహెడ్ ఫోన్స్ ఊడిపోయి .. కింద పడ్డాయి. దీనిని సరిగా పెట్టుకునే క్రమంలో ప్రధాని షరీఫ్ కాస్తా ఇబ్బంది పడ్డారు. ఈ విషయాన్ని రష్యా అధ్యక్షుడు పుతిన్ గమనించారు. దాంతో ఈ హెడ్ ఫోన్స్ ఎలా పెట్టుకోవాలో పాక్ ప్రధానికి ఆయన చెవిలోని హెడ్ ఫోన్స్ తీసి చూపించారు. ఆ సమయంలో పాక్ ప్రధాని చర్యలకు గాను పుతిన్ కొద్దిగా నవ్వుతూ కనిపించారు. అందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. అయితే గతంలో సైతం ఈ ఇద్దరి నేతల మధ్య ఇదే తరహా ఘటన చోటు చేసుకోవడం గమనార్హం. 2020లో ఉజ్బెకిస్థాన్ వేదికగా సదస్సు జరిగింది. ఈ సందర్భంగా పాక్ ప్రధాని షరీఫ్ ఇదే విధంగా ఇబ్బంది పడ్డారు. అంతలో అక్కడే ఉన్న ఆయన సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఆ వెంటనే ఇయర్ ఫోన్స్‌ను పాక్ ప్రధాని షరీఫ్ చెవిలో వారు సరి చేసి పెట్టారు. ఇక తాజా వీడియో వైరల్ కావడంతో.. ప్రధాని షరీఫ్ రాజకీయ ప్రత్యర్థులకు ఆయుధం దొరికినట్లు అయింది. అంతే.. ప్రపంచంలో 220 మిలియన్ ప్రజలకు షహబాబ్ షరీఫ్ ప్రధాని అని.. ఆయన చర్యలు విస్తుగొలుపుతోన్నాయని కామెడియన్ జిమ్మి ఫాలెన్ జోక్ చేశారు. చైనాలోని తియాన్‌జిన్ నగరంలో ఆగస్టు 31వ తేదీ షాంఘై సహకార సదస్సు (ఎస్‌సీఓ) ప్రారంభమై.. సెప్టెంబర్ 1వ తేదీన ముగిసింది. ఈ సదస్సుకు వివిధ దేశాధినేతలు హాజరయ్యారు. ఈ సదస్సుకు ప్రధాని మోదీ సైతం దాదాపు ఏడేళ్ల తర్వాత చైనాలో జరిగిన ఈ సదస్సులో పాల్గొన్నారు. ఈ సదస్సు వేదికపై నుంచి పహల్గాం ఉగ్రదాడిని ప్రపంచ దేశాలు ముక్త కంఠంతో ఖండించాయి. పాక్ ప్రధాని షరీఫ్ సమక్షంలోనే ఈ ఘటనను ఖండించడం పట్ల.. ఆయన కొంత అసౌకర్యానికి గురయ్యారు. అలాగే ఈ సదస్సుకు హాజరైన మోదీ.. వివిధ దేశాదినేతలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పాక్ ప్రధాని షబాజ్ షరీఫ్‌ను ప్రధాని మోదీ పట్టించుకోక లేదన్న సంగతి అందరికి తెలిసేందే.

# చైనా పర్యటన.. బుల్లెట్ ప్రూఫ్ రైల్లో బయలుదేరిన ఉత్తరకొరియా అధ్యక్షుడు



చైనా పర్యటన కోసం ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ సోమవారం సాయంత్రం ప్రత్యేక బుల్లెట్ ప్రూఫ్ రైల్లో బయలుదేరారు. నేటి సాయంత్రం ఆయన చైనాకు చేరుకోనున్నారు. అక్కడి మిలిటరీ పరేడ్‌ను పుతిన్, జిన్‌పింగ్‌తో కలిసి వీక్షించనున్నారు. సంచలనాలకు కేరాఫ్‌గా నిలిచే ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ తాజాగా బుల్లెట్ ప్రూఫ్ రైల్లో చైనా పర్యటనకు వెళ్లారు. తన ప్రత్యేకమైన ప్రేవేటు రైల్లో ఆయన సోమవారం సాయంత్రం చైనాకు బయలుదేరారు. రెండో ప్రపంచయుద్ధం ముగిసి 80 సంవత్సరాలు అయిన నేపథ్యంలో చైనాలో జరుగుతున్న మిలిటరీ పరేడ్‌లో పాల్గొనేందుకు వెళ్లిన ఆయన నేటి సాయంత్రం అక్కడకు చేరుకుంటారు. గతేడాది రష్యాలో పర్యటించిన కిమ్ తాజాగా చైనా పర్యటన చేపట్టారు. కిమ్ వెంట ఉత్తర కొరియా విదేశాంగ మంత్రి, ఇతర సీనియర్ అధికారులు కూడా ఉన్నారు. ఇక 2019లో చివరిసారిగా కిమ్, జీ సమావేశమయ్యారు. తాజా పర్యటనలో ఆయన రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో కలిసి పరేడ్‌ను వీక్షించనున్నారు. శక్తిమంతమైన ఇద్దరు దేశాధినేతలతో కిమ్ వేదిక పంచుకోవడం ఉత్తర కొరియా ప్రాధాన్యత పెరగడానికి సంకేతమని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇక కిమ్ కుటుంబం కూడా ఇదే రైలును వినియోగించింది. ఉత్తర కొరియాను ఏలిన కిమ్ తండ్రి కూడా ఇదే రైల్లో ప్రయాణించేవారు. భద్రతతో పాటు జర్నీని ఎంజాయ్ చేసేందుకు ఈ రైలును కిమ్ ఇష్టపడతారని సమాచారం. గతంలో రష్యా పర్యటనకు కూడా ఇదే రైల్లో కిమ్ వెళ్లారు. ఉత్తరకొరియాకు చైనా ఎప్పటి నుంచో అండగా ఉంటున్న విషయం తెలిసిందే. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాల ఆంక్షలతో ఇక్కట్ల పాలైన ఉత్తరకొరియాకు ఒకే ఒక దిక్కుగా చైనా నిలుస్తోంది. ఇటీవల కాలంలో కిమ్ రష్యాకు కూడా దగ్గరయ్యారు. ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు ఆయుధాలు, సైనికులను ఉత్తర కొరియా సమకూరుస్తోందని అమెరికా ఆరోపించింది. రష్యా, చైనా, ఉత్తర కొరియా మధ్య బంధం మరింతగా బలోపేతం అవుతోందనేందుకు కిమ్ చైనా పర్యటన ప్రధాన సంకేతమని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. దౌత్య సంబంధాల్లో కిమ్ ప్రాముఖ్యత తాజా పర్యటనతో మరింత పెరిగిందని వ్యాఖ్యానిస్తున్నారు. ఇక 2019లో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ ఉత్తరకొరియాలో పర్యటించారు. కొరియా ద్వీకల్పంలో అణ్వాయుధాలు ఉండకూడదని ఆ సందర్భంగా పిలుపునిచ్చారు. అంతకుమునుపు పది నెలల కాలంలో కిమ్ ఏకంగా నాలుగు సార్లు చైనాలో పర్యటించారు. అమెరికా, ఇతర పాశ్చాత్య దేశాలతో సఖ్యత పెంపొందించుకునేందుకు చైనా సహకరించాలని కోరారు.

# రాక్షసుల్లా మారిన తల్లిదండ్రులు.. పిల్లల్ని చెరసాలలో బంధించి..

కన్న బిడ్డల్ని ఇంటి కింద( అండర్ గ్రౌండ్) ఉండే చెరసాల లాంటి గదిలో బంధించారు. ఆ గది చాలా భయంకరంగా ఉంది. అందులో పడుకోవడానికి బెడ్సు లేవు. మల,మూత్ర విసర్జనకు కూడా ఏర్పాట్లు లేవు. అమెరికాలో ఓ షాకింగ్ సంఘటన చోటుచేసుకుంది. కన్న తల్లిదండ్రులు తమ పిల్లలతో అత్యంత దారుణంగా ప్రవర్తించారు. రాక్షసుల్లా మారి కన్నబిడ్డల్ని చెరసాలలో బంధించి హింసించారు. చివరకు పాపం పండి ఆ తల్లిదండ్రులు జైలు పాలయ్యారు. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన పూర్తి వివరాల్లోకి వెళితే.. పెన్సిల్వేనియాకు చెందిన 65 ఏళ్ల జేమ్స్ రసెల్ కాల్, 41 ఏళ్ల కార్లీ కాల్ భార్యాభర్తలు. వీరికి ఐదుగురు పిల్లలు ఉన్నారు. ఈ ఐదుగురి వయసు 5 నుంచి 14 సంవత్సరాల మధ్యలోనే ఉంటుంది. జేమ్స్, కార్లీ సైకోలుగా మారిపోయారు. కన్న బిడ్డల్ని ఇంటి కింద( అండర్ గ్రౌండ్) ఉండే చెరసాల లాంటి గదిలో బంధించారు. ఆ గది చాలా భయంకరంగా ఉంది. అందులో పడుకోవడానికి బెడ్సు లేవు. మల,మూత్ర విసర్జనకు కూడా ఏర్పాట్లు లేవు. దీంతో గది మొత్తం పిల్లల విసర్జనలతో నిండిపోయి దుర్వాసన వస్తూ ఉంది. దానికి తోడు ఆ గదిలో భారీ స్థాయిలో నల్లులు కూడా ఉన్నాయి. పాపం ఆ పిల్లలు ప్రతీ రోజూ నరకం చూస్తూ ఉన్నారు. బయటకు పంపమని తల్లిదండ్రులను బ్రతిమాలుకున్నారు. అయినా వారి మనసు కరగలేదు. కేవలం తిండిపెట్టడానికి మాత్రమే గది తలుపు తెరిచే వారు. తర్వాత వెంటనే మూసేసేవారు. ఆ ఐదుగురు పిల్లలు తప్పించుకోవడానికి ఎలాంటి మార్గం లేకుండా పోయింది. నాలుగు గోడల మధ్య నలుగురు అల్లాడిపోసాగారు. ఇది గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఇంటి దగ్గరకు వెళ్లారు. అండర్ గ్రౌండ్ గదిలోని పిల్లల్ని బయటకు తీసుకువచ్చారు. వారిని ప్రొటెక్టివ్ కస్టడీలో ఉంచారు. తల్లిదండ్రుల్ని అరెస్ట్ చేసి జైలుకు తరలించారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
16 అక్టోబర్ 2025





# డిజిటల్ గోల్డ్ లాగా డిజిటల్ సిల్వర్ కొంటారా? ప్రాసెస్ సింపుల్!




బంగారంతోపాటు వెండి ధరలు కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. అయితే రాబర్ట్ కియోసాకి లాంటి ఆర్థిక నిపుణులు భవిష్యత్తులో వెండి ధరలు మరింత పెరుగుతాయని, బంగారం కంటే వెండిలోనే ఎక్కువ ఇన్వెస్ట్ చేయమని సలహా ఇస్తున్నారు. మరి వెండిలో వెండిలో ఇన్వెస్ట్ చేయడం ఎలా? ఇప్పుడు తెలుసుకుందాం. డిజిటల్ గోల్డ్ లాగానే డిజిటల్ సిల్వర్ ను కూడా కొనుగోలు చేయొచ్చు. ఫ్యూచర్ లో పెరిగే వెండి ధరల ద్వారా మీరు లాభపడాలి అనుకుంటే ఇలాంటి డిజిటల్ ఇన్వెస్ట్ మెంట్స్ బెటర్ ఆప్షన్ అని నిపుణులు సూచిస్తున్నారు. అయితే డిజిటల్ సిల్వట్ లో ఇన్వెస్ట్ చేయడం చాలా సింపుల్. ఇంట్లో కూర్చొని కూడా వెండిని కొనుగోలు చేయవచ్చు. డిజిటల్ సిల్వర్ లో పెట్టుబడి పెట్టడానికి మీరు సిల్వర్ ఈటీఎఫ్( లను కొనుగోలు చేయాల్సి ఉంటుంది. అదెలాగంటే.. ప్రాసెస్ ఇదే..సిల్వర్ ఈటీఎఫ్ అంటే సిల్వర్ ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్. ఇది ఒక రకమైన మ్యూచువల్ ఫండ్ లాంటిది. దీని వాల్యూ వెండి ధరలు అనుగుణంగా మారుతుంది. సిల్వర్ కొనుగోలు చేయడం కోసం మీరు సింపుల్ గా ఏదైనా ట్రస్టెడ్ మ్యూచువల్ ఫండ్ యాప్ ను ఇన్ స్టాల్ చేసుకోండి. అక్కడ మ్యూచువల్ ఫండ్స్ విభాగంలోకి వెళ్లి సెర్చ్ బార్ లో సిల్వర్ ఈటీఎఫ్ అని టైప్ చేయండి. అక్కడ నిప్పాన్ ఇండియా సిల్వర్ ఈటీఎఫ్, హెచ్ డీఎఫ్ సీ సిల్వర్ ఈటీఎఫ్, కొటక్ సిల్వర్ ఈటీఎఫ్.. ఇలా పలు కంపెనీల ఈటీఎఫ్ లు కనిపిస్తాయి. వాటిలో మీకు నచ్చిన దాన్ని సెలక్ట్ చేసుకుని మీకు నచ్చినంత అమౌంట్ తో ఇన్వెస్ట్ చేయొచ్చు. రేటుని బట్టి మీకు యూనిట్స్ ఇవ్వబడతాయి. సిల్వర్ ఈటీఎఫ్ లు వెండి విలువను బట్టి మారుతుంటాయి. వెండి ధర పెరిగినప్పుడు లేదా తగ్గినప్పుడు ఫండ్ రేటు కూడా మారుతుంటుంది. ఇక ఈటీఎఫ్ ద్వారా వెండిలో ఇన్వెస్ట్ చేస్తే మీరు స్వచ్ఛమైన వెండిలో ఇన్వెస్ట్ చేసినట్టే. లాంగ్ టర్మ్ లో లాభాలు కోరుకునే వాళ్లు ఓపికగా ఎదురుచూస్తే.. రాబోయే నాలుగైదు ఏళ్లలో వెండి ధరలు పెరిగినప్పుడు వాటిని తిరిగి అమ్మేసుకోవచ్చు. లేదా మరిన్ని ఏండ్లు ఉంచుకోవచ్చు.

# బిజినెస్

## ఇదేందయ్యా ఇదీ.. మరీ ఇంత తక్కువనా..




విమానం ఎక్కాలనే మీ కల నిజం చేసుకోవడానికి ఇది మంచి సమయం. దీపావళి సందర్భంగా ఇండిగో ఎయిర్‌లైన్స్ అదిరిపోయే ఫ్లయింగ్ కనెక్షన్స్ సేల్ ఆఫర్‌ను ప్రకటించింది. ఈ స్పెషల్ సేల్‌లో దేశీయ, అంతర్జాతీయ విమాన టిక్కెట్ల రేట్లు కేవలం రూ. 2,390 నుంచే మొదలవుతున్నాయి. ఈ ఆఫర్ అక్టోబర్ 17 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ఫ్లైట్ ఎక్కాలని ఎవరికి ఉండదు.. జీవితంలో ఒక్కసారైనా విమానం ఎక్కాలనేది చాలా మంది కల. కొంతమంది ఆర్థిక ఇబ్బందులతో వెనకడుగు వేస్తుంటారు. అయితే ఇప్పుడు అతి తక్కువ ధరకే ఫ్లైట్‌లో వెళ్లొచ్చు. దీపావళి పండుగ సందర్భంగా ప్రయాణికుల కోసం ఇండిగో ఎయిర్‌లైన్స్ బంపర్ ఆఫర్‌ను ప్రకటించింది. ఫ్లయింగ్ కనెక్షన్స్ సేల్ పేరుతో స్పెషల్ డిస్కౌంట్ ఆఫర్‌ను తీసుకొచ్చింది. ఈ సేల్‌లో దేశీయ, అంతర్జాతీయ విమాన టిక్కెట్లను అతి తక్కువ ధరకే బుక్ చేసుకునే అద్భుత అవకాశం లభిస్తుంది. ఈ ప్రత్యేక సేల్ అక్టోబర్ 13న ప్రారంభమై అక్టోబర్ 17 వరకు కొనసాగుతుంది. ఈ ఆఫర్‌లో బుక్ చేసుకున్న టిక్కెట్లపై నవంబర్ 1, మార్చి 31, 2026 మధ్య ప్రయాణించవచ్చు. దేశీయ టిక్కెట్ రేట్లు కేవలం రూ. 2,390 నుండి ప్రారంభమవుతుండగా.. అంతర్జాతీయ ఫ్లైట్ టిక్కెట్లు కేవలం రూ. 8,990 నుంచి అందుబాటులో ఉంటాయి. ఇండిగో దాదాపు 90 దేశీయ, 40 కి పైగా అంతర్జాతీయ నగరాలను అనుసంధానించే 8,000కి పైగా మార్గాల్లో ఈ ఆఫర్‌ను అందిస్తోంది. ఈ ఆఫర్ ఇండిగో నిర్వహించే విమానాలకు మాత్రమే వర్తిస్తుంది. కోడ్‌షేర్ లేదా డైరెక్ట్ విమానాలకు కాదు. టిక్కెట్ బుకింగ్‌లు పరిమిత సంఖ్యలో మాత్రమే అందుబాటులో ఉంటాయి. ఈ ఆఫర్‌ను ఇతర ఇండిగో ప్రమోషన్‌లు లేదా డిస్కౌంట్‌లతో కలపడానికి వీలు లేదు. బుకింగ్ చేసుకున్న టిక్కెట్లను మార్చుకోవడం లేదా తిరిగి చెల్లించడం సాధ్యం కాదు. మార్పులు చేయాలంటే ఇండిగో నిబంధనల ప్రకారం అదనపు ఛార్జీలు కట్టాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఈ ఆఫర్ గ్రూప్ బుకింగ్‌లకు వర్తించదు. సాధారణంగా పండుగల సమయంలో విమాన టిక్కెట్ల ధరలు పెరుగుతాయి. ఈ సమయంలో ఇండిగో అందించే ఈ ఆఫర్ ప్రయాణికులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ గమ్యస్థానాలకు ప్రయాణించే అవకాశాన్ని కల్పిస్తోంది

## మీ ఇంట్లో వైఫై ఉందా? మిగిలిన డేటాను ప్రభుత్వానికి అమ్మి డబ్బు సంపాదించొచ్చు! ప్రాసెస్ సింపుల్!




ఈ రోజుల్లో ప్రతి ఒక్కరి ఇంట్లో వైఫై కనెక్షన్ ఉంటుంది. అయితే వైఫైలో లభించే డేటా లిమిట్ ని ఎవరూ పూర్తిగా ఉపయోగించుకోరు. చాలా డేటా వేస్ట్ అయిపోతుంటుంది. అయితే ఇలా మిగిలిపోయే డేటాని ప్రభుత్వానికి అమ్మొచ్చని మీకు తెలుసా? దీనికై ప్రత్యేకంగా ఒక పథకం ఉంది. ఆ వివరాలన్నీ ఇప్పుడు తెలుసుకుందాం. ప్రస్తుతం ఇంటర్నెట్ అవసరం బాగా పెరిగిపోయింది. ప్రతి చిన్న పనికీ ఇంటర్నెట్ కావాల్సి వస్తుంది. అయితే ఇప్పటికీ ఇంటర్నెట్ యాక్సెస్ లేని వాళ్లు కూడా చాలామంది ఉన్నారు. ఇలాంటి వాళ్లకు చేయూతనివ్వడం కోసం ప్రభుత్వం పీఎంవాణి అనే పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా మీ వైఫైను ఇతరులకు షేర్ చేస్తూ డబ్బు సంపాదించొచ్చు. పీఎం వాణి పథకం ద్వారా వైఫై యూజర్లు వారి వై-ఫై నెట్‌వర్క్‌ను ఇతర ప్రజల కోసం షేర్ చేయడం ద్వారా ఆదాయం పొందొచ్చు. మీ ఇల్లు లేదా దుకాణంలో వై-ఫై ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే.. మీరు దాన్ని ప్రభుత్వ రిజిస్టర్ సిస్టమ్‌తో కనెక్ట్ చేసుకోవాలి. తద్వారా మీ డేటాను అమ్ముకోవచ్చు. డిజిటల్ ఇండియా మిషన్ లో భాగంగా టెలికాం శాఖ ఈ పథకాన్ని దేశవ్యాప్తంగా ప్రారంభించింది. మీకు ఒక రౌటర్, ఇంటర్నెట్ కనెక్షన్ ఉంటే.. పబ్లిక్ డేటా ఆఫీస్ కింద మీ డీటెయిల్స్ ను ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలి. ఆ తర్వాత మీ నెట్‌వర్క్ పబ్లిక్ వై-ఫైగా యాక్టివేట్ అవుతుంది. తద్వారా సాధారణ ప్రజలు మీ నెట్‌వర్క్‌కు కనెక్ట్ అవుతారు. అలా మీ డేటే యూసేజ్ ను బట్టి మీకు కమీషన్ లభిస్తుంది. రిజిస్ట్రేషన్ ఇలా..మీరు ఈ పథకంలో జాయిన్ అవ్వాలి అనుకుంటే యాప్‌లో పబ్లిక్ డేటా ఆఫీస్‌గా దరఖాస్తు చేసుకోవాలి. ఆ తర్వాత మీకు ఐడీ వస్తుంది. తర్వాత మీరు మీ వై-ఫై రౌటర్‌ను నమోదు చేసి, నెట్‌వర్క్‌ను పబ్లిక్ గా లైవ్ చేయాలి. దీనికి ఎలాంటి లైసెన్స్ అవసరం లేదు. ఇది ఒక పబ్లిక్ సర్వీస్ లా పరగణిస్తారు. దానికై ప్రభుత్వం మీకు కమీషన్ రూపంలో కొంత ఆదాయాన్ని ఇస్తుంది.

# నెలవారీ పొదుపు చేసే వాళ్లకి గుడ్ న్యూస్..

## ఆ పోస్టాఫీస్ స్కీమ్ ద్వారా అదిరే రాబడి..!



భారతదేశంలోని పెట్టుబడిదారులకు నమ్మకమైన పెట్టుబడి ఎంపికలుగా పోస్టాఫీసు పథకాలు ఉంటాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు పొదుపు అలవాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం గతంలో పోస్టాఫీసుల్లో చిన్న మొత్తాల పొదుపు పథకాలను ప్రారంభించింది. ఈ పథకాల్లో నెలవారీ పొదుపు చేసే వాళ్లకు రికరింగ్ డిపాజిట్ స్కీమ్ అనువైనదని నిపుణులు చెబుతున్నారు. అయితే స్కీమ్‌లో రాబడి గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ) పథకం చిన్న నెలవారీ విరాళాల ద్వారా సంపదను పెంచుకోవడానికి ఒక గొప్ప మార్గం. కేవలం రూ. 100 కనీస డిపాజిట్‌తో ఈ స్కీమ్‌లో చేరవచ్చు. ఈ పథకంలో 6.7 శాతం ఆకర్షణీయమైన వడ్డీ రేటును పొందవచ్చు. అలాగే పెట్టుబడిపై హామీతో పాటు సురక్షితమైన రాబడిని వస్తుంది. పోస్ట్ ఆఫీస్ ఆర్‌డీ పథకం స్థిర రాబడితో కూడిన నమ్మకమైన పెట్టుబడి ఎంపిక. ఇది ఐదు సంవత్సరాల మెచ్యూరిటీ ప్లాన్ చిన్న నెలవారీ డిపాజిట్లు చేయడం ద్వారా గణనీయమైన పొదుపులను కూడబెట్టుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ఈ స్కీమ్‌లో నెలకు ఎంత పెట్టుబడి పెడితే ఎంత లాభం వస్తుందో? ఓ సారి తెలుసుకుందాం.వివిధ నెలవారీ పెట్టుబడులపై రాబడిప్రతి నెలా రూ. 2000 పెట్టుబడి పెట్టడం 5 సంవత్సరాలలో మొత్తం పెట్టుబడి రూ. 1,20,000 అవుతుంది. మెచ్యూరిటీ మొత్తం రూ. 1,42,732 వస్తుంది. అంటే ఈ స్కీమ్ ద్వారా పెట్టుబడిపై రూ. 22,732 మేర లాభం పొందవచ్చు. ప్రతి నెలా రూ. 3000 పెట్టుబడి పెట్టడం 5 సంవత్సరాలలో మొత్తం పెట్టుబడి రూ. 1,80,000 అవతుంది. మెచ్యూరిటీ మొత్తం రూ. 2,14,097 వస్తుంది. లాభం రూ. 34,097 వస్తుంది. ప్రతి నెలా రూ. 5000 పెట్టుబడి పెట్టడం ద్వారా ఐదు సంవత్సరాలలో మొత్తం పెట్టుబడి రూ. 3,00,000 అవతుంది. మెచ్యూరిటీ అనంతరం రూ. 3,56,830 పొందవచ్చు. ఈ స్కీమ్‌లో సంపాదించిన మొత్తం వడ్డీ రూ. 56,830గా ఉంటుంది. పోస్ట్ ఆఫీస్ రికరింగ్ డిపాజిట్ పథకం అనేది కాలక్రమేణా తమ పొదుపును పెంచుకోవాలనుకునే వ్యక్తులకు సురక్షితమైన, క్రమశిక్షణ కలిగిన పెట్టుబడి ఎంపిక అని నిపుణులు చెబుతున్నారు. స్థిరమైన డిపాజిట్ ప్లాన్‌తో మీరు స్థిర వడ్డీ రేటు నుంచి ప్రయోజనం పొందుతూ గణనీయమైన రాబడిని పొందవచ్చు.

# 28 ఏళ్ళలో అతిపెద్ద పతనం..

## 5నెలల్లో రూ.91.13 లక్షల కోట్లు ఆవిరి..!



భారత స్టాక్ మార్కెట్ పతనం కారణంగా దేశ పెట్టుబడిదారులే కాదు, ప్రపంచ పెట్టుబడిదారులు కూడా ఆందోళన చెందుతున్నారు. నిజానికి, అక్టోబర్ నుండి మార్కెట్ కఠినమైన పరిస్థితిని ఎదుర్కొంటోంది. ఈ దూకుడుకు కట్టడి సంకేతాలు కనిపించడం లేదు. ఫిబ్రవరి నెల కేవలం 28 రోజులు మాత్రమే అయినప్పటికీ, ఈ 28 రోజుల్లో పెట్టుబడిదారులు స్టాక్ మార్కెట్ నుండి దాదాపు రూ. 41 లక్షల కోట్లు కోల్పోయారు. ఫిబ్రవరి చివరి ట్రేడింగ్ రోజు అంటే శుక్రవారం(ఫిబ్రవరి 28), భారత స్టాక్ మార్కెట్‌లో భారీ అమ్మకాలు కనిపించాయి. ఉదయం ట్రేడింగ్‌లోనే నిఫ్టీ, సెన్సెక్స్ తీవ్ర క్షీణతను నమోదు చేశాయి. నిఫ్టీ 50 పాయింట్లు పడిపోయి 22,433 వద్ద దిగువన ప్రారంభమైంది. ఆపై 400 పాయింట్లకు పైగా పడిపోయి, ఇంట్రాడే కనిష్ట స్థాయి 22,120ని తాకింది. అదే సమయంలో, సెన్సెక్స్ 74,201 స్థాయిలో ప్రారంభమైంది. తరువాత ఇంట్రాడేలో కనిష్ట స్థాయి 73,173 ను తాకింది. చివరికి 1,400 పాయింట్లకు పైగా క్షీణతను నమోదు చేసింది. బ్యాంక్ నిఫ్టీ కూడా 48,437 వద్ద దిగువన ప్రారంభమైంది. ఆపై ఇంట్రాడేలో 48,078 కనిష్ట స్థాయిని తాకి 1.30 శాతం పడిపోయింది. భారత స్టాక్ మార్కెట్ పతనం గురించి ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. భారత స్టాక్ మార్కెట్ 28 సంవత్సరాలలో అతిపెద్ద పతనాన్ని చూస్తోంది. పంచక్ 5 రోజులు అయినప్పటికీ, స్టాక్ మార్కెట్ గత 5 నెలలుగా ఈ పంచక్‌ను ఎదుర్కొంటోంది. గత 5 నెలల్లో %దీూజు% మార్కెట్ క్యాప్ దాదాపు రూ. 91.13 లక్షల కోట్లు కోల్పోయింది. అంటే గత 5 నెలల్లో మార్కెట్ నుండి రూ. 91 లక్షల కోట్ల నిధులు తుడిచి పెట్టుకుపోయాయి.ఈరోజు అమ్మకాలు ఫ్రంట్‌లైన్ ఇండెక్స్‌కు మాత్రమే పరిమితం కాలేదు. బిఎస్‌ఇ స్మాల్-క్యాప్ ఇండెక్స్ 3.40 శాతానికి పైగా పడిపోయింది. బిఎస్‌ఇ మిడ్-క్యాప్ ఇండెక్స్ దాదాపు 3 శాతం క్షీణించింది. పతంజలి ఫుడ్స్, గ్రాన్యూల్స్ ఇండియా, ఆదిత్య బిర్లా రియల్ ఎస్టేట్, దీపక్ ఫెర్టిలైజర్స్, రెడింగ్టన్ వంటి స్టాక్స్ అత్యధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అయితే, ఇండస్ట్రీస్, స్టార్ హెల్త్ అలైడ్ ఇన్సూరెన్స్, పాలీక్యాబ్ ఇండియా, కేబుల్, కోల్ ఇండియా వంటి స్టాక్‌లలో బలమైన కొనుగోళ్లు కనిపించాయి. మధ్యాహ్నం ఒంటి గంటకు, 81 బిఎస్‌ఇ-లిస్టెడ్ స్టాక్‌లు అప్పర్ సర్క్యూట్‌ను తాకగా, 460 స్టాక్‌లు లోయర్ సర్క్యూట్‌లో లాక్ అయ్యాయి. ఇదే కాలంలో, 46 స్టాక్‌లు 52 వారాల గరిష్ట స్థాయికి చేరుకోగా, 817 స్టాక్‌లు 52 వారాల కనిష్ట స్థాయికి చేరుకున్నాయి.స్టాక్ మార్కెట్లో ఈ గందరగోళం గత ఏడాది అక్టోబర్ నెల నుండి కొనసాగుతున్నప్పటికీ, ఫిబ్రవరి నెల స్టాక్ మార్కెట్‌కు మృత్యుఘోషగా మారింది. ఫిబ్రవరి నెలలోనే దాదాపు రూ. 41 లక్షల కోట్ల నష్టం వాటిల్లింది. జనవరి 31న బిఎస్‌ఇ మార్కెట్ క్యాప్ రూ. 4,24,02,091.54 లక్షల కోట్లు. ఫిబ్రవరి నెల 28 రోజుల్లో మధ్యాహ్నం 1.15 గంటల వరకు రూ. 40,80,682.02 కోట్ల నష్టం వాటిల్లింది.గణాంకాలను పరిశీలిస్తే, జనవరి నెలలో రూ. 17,93,014.9 లక్షల కోట్ల నష్టం సంభవించింది. డిసెంబర్‌లో పెట్టుబడిదారులు రూ. 4,73,543.92 లక్షల కోట్లు నష్టపోయారు. నవంబర్ గురించి మాట్లాడుకుంటే, పెట్టుబడిదారులు దాదాపు రూ. 1,97,220.44 లక్షల కోట్ల లాభం ఆర్జించిన ఏకైక నెల ఇదే. ఫిబ్రవరి తర్వాత అత్యంత దారుణమైన నెల అక్టోబర్. అక్టోబర్‌లో బిఎస్‌ఇ మార్కెట్ క్యాప్ రూ. 29,63,707.23 లక్షల కోట్లు తగ్గింది. 1996 తర్వాత వరుసగా 5 నెలలు మార్కెట్ క్షీణతను చూడటం ఇదే మొదటిసారి. గతంలో, 1996 సంవత్సరంలో మార్కెట్‌లో ఇటువంటి పరిస్థితి కనిపించింది. అక్టోబర్ నెల నుండి స్టాక్ మార్కెట్ నిరంతర క్షీణతను చూస్తోంది. డేటా ప్రకారం, సెన్సెక్స్ 4,910.72 పాయింట్లు, అంటే 5.82 శాతం క్షీణించింది. నిఫ్టీ 1,605.5 అంటే 6.22 క్షీణించింది. నవంబర్ నెలలో సెన్సెక్స్ 0.52 శాతం అంటే 413.73 పాయింట్లు పెరిగింది. మరోవైపు, నిఫ్టీ 0.31 శాతం అంటే 74.25 పాయింట్లు క్షీణించింది. సెన్సెక్స్ 638.44 పాయింట్లు (0.82 శాతం) క్షీణించగా, నిఫ్టీ 136.4 పాయింట్లు (0.58 శాతం) క్షీణించింది.నిజానికి, డిసెంబర్ త్రైమాసికానికి సంబంధించినణాంకాలు ఈ సాయంత్రం విడుదల కానున్నాయి. ఈ త్రైమాసికంలో భారత ఆర్థిక వ్యవస్థ మళ్లీ వేగం పుంజుకోగలదని పెట్టుబడిదారులు విశ్వసిస్తున్నారు.విదేశీ పెట్టుబడిదారుల అమ్మకాలు మార్కెట్‌ను ప్రభావితం చేశాయి. సెప్టెంబర్ చివరిలో నమోదైన రికార్డు స్థాయి నుండి మార్కెట్ 14 శాతం పడిపోయింది.భారత స్టాక్ మార్కెట్లో విదేశీ పెట్టుబడిదారులు భారీగా అమ్మకాలు జరిపారు. 2025లో ఇప్పటివరకు విదేశీ పెట్టుబడిదారులు రూ. 1,13,721 కోట్ల విలువైన భారతీయ స్టాక్‌లను విక్రయించారని డేటా చూపిస్తుంది. 5 నెలల్లో విదేశీ పెట్టుబడిదారులు భారత మార్కెట్ నుండి దాదాపు 3.11 లక్షల కోట్ల రూపాయలను ఉపసంహరించుకున్నారు. ఫిబ్రవరిలో, ఎఫ్ఐఐలు రూ. 47,349 కోట్ల విలువైన భారతీయ ఈక్విటీలను విక్రయించగా, డిఐఐలు రూ. 52,544 కోట్ల విలువైన నికర కొనుగోళ్లు చేశారు. అంతేకాకుండా ఆసియా మార్కెట్లు కూడా క్షీణతను చూశాయి.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
గురువారం
16 అక్టోబర్ 2025



# ఆరోగ్యం-మహాభాగ్యం

## వర్షాకాలంలో పొరబాటున కూడా ఈ ఆహారాల జోలికి వెళ్లకండి..

### -లేదంటే లేనిపోని చిక్కుల్లో పడతారు



సగటు మధ్య తరగతి ఇంట్లో సమయానికి కూరగాయలు లేకపోయినా పప్పు మాత్రం తప్పనిసరిగా ఉంటుంది. మాంసాహారం తీసుకోని వారికి శరీరంలోని ప్రొటీన్ల లోపాన్ని తీర్చే ఏకైక మార్గం పప్పు మాత్రమే.అందుకే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆహారంలో వీటిని తీసుకోవాలని నిపుణులు చెబుతుంటారు.పప్పులు పోషకాలతో నిండి ఉంటాయి. ప్రొటీన్, పీచుతో పాటు మెగ్నీషియం, ఫాస్ఫరస్, జింక్, ఐరన్ వంటి వివిధ మినరల్స్ పప్పులలో లభిస్తాయి. పప్పులు తినడం వల్ల శరీరంలో పోషకాహార లోపం తలెత్తదు. పప్పులు తింటే ఆరోగ్యానికి నష్టమేమీ ఉండదు. కానీ వర్షాకాలంలో మాత్రం వీటిని తినకూడదు. విచిత్రంగా అనిపించినా ఇది నిజం. ముఖ్యంగా వర్షాకాలంలో ఈ కింది 3 రకాల పప్పులు అస్సలు ముట్టుకోకూడదు.వర్షాకాలంలో గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. ఈ సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే గ్యాస్, గుండెల్లో మంట, కడుపు ఉబ్బరం వంటి సమస్యలు సంభవించవచ్చు. కంది పప్పు తినడం వల్ల కూడా ఇలాంటి సమస్యలు రావచ్చు. పప్పులో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. శరీరంలో పీచుపదార్థం పెరిగితే అజీర్తి సమస్య వస్తుంది. కడుపు ఉబ్బరం సమస్యలు వస్తాయి. శరీరంలో అసౌకర్యం ఏర్పడుతుంది.రాజ్మాను బాగా ఉడకబెట్టి తినకపోతే జీర్ణ సమస్యలు వస్తాయి. ఈ పప్పులలో ప్రొటీన్, ఫైబర్, ఐరన్, కాపర్, పొటాషియం ఉంటాయి. వర్షాకాలంలో రాజ్మా తినడం వల్ల అజీర్ణం ఏర్పడుతుంది. చాలా మంది శనగలు ఉడికించి, లేదంటే మొలకెత్తించి తినడానికి ఇష్టపడతారు. వర్షాకాలంలో ఈ పప్పు తినకపోవడమే మంచిది. శనగలు లాభదాయకంగా ఉన్నప్పటికీ, ఈ సీజన్లో వాటిని తినడం వల్ల గ్యాస్, ఉబ్బరం సమస్యలు వస్తాయి.

## పుష్కలమైన పోషకాలు..! తప్పుగా తింటే మాత్రం..



చియా విత్తనాలు పోషక మూలకాల నిధి. వాటిలో విటమిన్లు, ప్రోటీన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. దీని వినియోగం అనేక సమస్యల నుండి శరీరానికి ఉపశమనం కలిగించడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది.దీన్ని రాత్రంతా నీటిలో నానబెట్టి, ఉదయం తీసుకోవడం ద్వారా, జీర్ణక్రియ నుండి బరువు నియంత్రణ వరకు మీరు అద్భుతమైన ప్రయోజనాలను పొందుతారు. చియా సీడ్స్‌లో ఉండే ఒమేగా 3, కాల్షియం, ఫైబర్, ప్రొటీన్, యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధక శక్తిని పెంచడంలో, ఎముకలను బలోపేతం చేయడంలో, జీర్ణశక్తిని మెరుగుపరచడంలో, మెదడుకు పదునుపెట్టడంలో, చర్మం, జుట్టుకు సంబంధించిన సమస్యలను దూరం చేయడంలో చాలా మేలు చేస్తాయి. చియా విత్తనాలను ఎలా తినాలో చాలా మందికి తెలియదు. కానీ, రాత్రిపూట చియాసీడ్స్ నీటిలో నానబెట్టి, ఉదయం పూట ఖాళీ కడుపుతో తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.చియా విత్తనాలు కడుపుకు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇవి జీర్ణవ్యవస్థను పటిష్టం చేయడంతోపాటు అనేక వ్యాధులను నివారిస్తాయి. చియా విత్తనాలు తగినంత మొత్తంలో ఫైబర్ కలిగి ఉంటాయి. ఇది కడుపులో గ్యాస్, మలబద్ధకం, అజీర్ణం వంటి సమస్యలలో మీకు చాలా ప్రయోజనాన్ని ఇస్తుంది. జీర్ణవ్యవస్థను పటిష్టంగా ఉంచడానికి, చియా గింజలను రాత్రిపూట నీటిలో నానబెట్టి తినడం మంచిది.చియా విత్తనాలు గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. నీటిలో నానబెట్టిన చియా గింజలను తినడం వల్ల గుండె సంబంధిత సమస్యలు, వ్యాధుల నుండి ఉపశమనం లభిస్తుంది. చియా సీడ్స్ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యంగా ఉండేందుకు ఎంతో మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ గుండెను ఆరోగ్యంగా ఉంచడంతోపాటు అనేక వ్యాధుల నుంచి కాపాడుతుంది. మీరు ఊబకాయం సమస్యతో పోరాడుతున్నట్లయితే, చియా విత్తనాలను ఖచ్చితంగా తినాలంటున్నారు నిపుణులు. ఇది తక్కువ క్యాలరీ కంటెంట్‌ను కలిగి ఉంటుంది. దీంతో మీకు ఎక్కువ సమయం పాటు కడుపు నిండుగా ఉంచుతుంది. చియా గింజల వినియోగం శరీరంలో కొవ్వు కట్టర్‌గా పనిచేస్తుంది. బొడ్డు కొవ్వుతో పోరాడుతున్న వారికి చియా విత్తనాల వినియోగం కూడా చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ప్రతిరోజూ ఉదయం నీటిలో నానబెట్టిన చియా గింజలను తీసుకోవడం వల్ల బరువు తగ్గడంలో చాలా మేలు జరుగుతుంది.చియా గింజల్లో ఉండే కాల్షియం ఎముకలను బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. దీని వినియోగం ఎముకలకు చాలా ఉపయోగకరంగా పనిచేస్తుంది. ఇది బోలు ఎముకల వ్యాధి వంటి తీవ్రమైన సమస్యల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. చియా గింజల్లో తగినంత కాల్షియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్ మీ ఎముకలను దృఢంగా ఉంచుతాయి.

## వేసవి ఉక్కపోత నుంచి త్వరగా రిలీఫ్ పొందడానికి ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



వేసవి కాలం మొదలవుతుందంటేనే పెరిగిన వేడి, చెమటలు, ఉక్కపోతలతో చాలా మంది ఇబ్బంది పడతారు. బయట ఎండ ఎంత ఎక్కువగా ఉంటే, ఒంట్లోనూ అంతే వేడి పెరుగుతుంది. దీనివల్ల అలసట, డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి. అయితే కొన్ని చిట్కాలు పాటిస్తే ఒంట్లో చల్లదనం పెరిగి వేడి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ఆ చిట్కాలు ఏంటో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం.వేసవి ఇంకా పూర్తిగా రాకముందే ఎండలు మండిపోతున్నాయి. బయటకు వెళ్లగానే ఒంట్లో వేడి పెరిగి చెమటలు కారిపోతున్నాయి. ఒక్కసారి వేడికి గురైతే మళ్ళీ కూల్ అవ్వడం కష్టం అవుతోంది. ఇంట్లో ఉన్నా ఉక్కపోతగా అనిపిస్తుంది. ఇలాంటివి అన్ని సహజమే కానీ కొన్ని చిన్న జాగ్రత్తలు తీసుకుంటే ఈ వేడి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు.ఎండలో కాసేపు ఉన్నా శరీర ఉష్ణోగ్రత పెరిగిపోతుంది. దీంతో అలసట, నీరసం, డీహైడ్రేషన్ సమస్యలు వస్తాయి. కాబట్టి శరీరాన్ని చల్లగా ఉంచేందుకు నీటిని ఎక్కువగా తాగాలి. కేవలం నీరు కాకుండా మజ్జిగ, అంబలి, కొబ్బరి నీళ్లు, నిమ్మరసం లాంటి ద్రవాలను తాగితే ఒంట్లో తేమ తగ్గకుండా ఉంటుంది.ఒంట్లో వేడి ఎక్కువగా అనిపిస్తున్నప్పుడు చల్లని నీటితో ముఖం, చేతులు, కాళ్ళను కడుక్కోవడం మంచిది. మరీ ఎక్కువ వేడి అనిపిస్తే మెడ, నుదురు, ఛాతీ వంటి ప్రాంతాల్లో ఐస్ లేదా చల్లటి నీటితో తడి బట్ట వేసుకోవచ్చు. కానీ ఎండలో చాలా టైమ్ గడిపి వెంటనే ఇలా చేయకూడదు. కొంత సేపటి తర్వాత ఇలా చేయాలి.వేసవి సమయంలో ఎక్కువగా చెమటలు పడితే వడదెబ్బ తగిలే అవకాశముంది. కాబట్టి హీట్ జనరేట్ చేసే మసాలా ఫుడ్స్, చాలా స్పైసీ ఐటమ్స్ తక్కువగా తీసుకోవాలి. ఎక్కువగా తేలికపాటి, నీరు ఎక్కువగా ఉండే పదార్థాలు తినాలి. ముఖ్యంగా పొడిబారిన ఆహారం తక్కువగా తీసుకోవాలి.వేసవిలో చాలా మందికి శరీరశ్రమ కష్టంగా అనిపిస్తుంది. కానీ పూర్తిగా వ్యాయామం మానేయకూడదు. ఉదయం లేదా సాయంత్రం వాకింగ్, యోగా లాంటివి చేస్తే ఒంట్లో వేడి పెరగకుండా కంట్రోల్ అవుతుంది. కానీ భారం ఎక్కువగా ఉండే ఎక్సర్‌సైజ్‌లు తగ్గించడం మంచిది.వేసవిలో ఒంట్లో వేడి తగ్గాలంటే వదులుగా ఉండే, గాలి ఆడేలా ఉండే బట్టలు ధరించాలి. కాటన్, లినెన్ లాంటి సహజమైన ఫ్యాబ్రిక్స్ బెస్ట్ ఆప్షన్. నైలాన్, పాలిస్టర్ లాంటి సింథటిక్ బట్టలు చెమటను ఎక్కువగా గ్రహించి అసౌకర్యంగా అనిపిస్తాయి. కాబట్టి వీటిని పూర్తిగా నివారించాలి. ఇలాంటి చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల శరీరాన్ని చల్లగా ఉంచుకోవచ్చు. నీరు ఎక్కువ తాగడం, తేలికపాటి ఆహారం తీసుకోవడం, వ్యాయామం తగ్గించడం, సరైన బట్టలు ఎంపిక చేసుకోవడం ద్వారా వేడి ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. ఈ చిట్కాలు పాటిస్తే ఎండల్లోనూ ఫ్రెష్‌గా, ఎనర్జిటిక్‌గా ఉండొచ్చు.

## ఖాళీ కడుపుతో వేప నీరు తాగితే శరీరంలో ఇన్ని మార్పులా..?



ఉదయం ఖాళీ కడుపుతో వేప ఆకుల నీటిని తీసుకోవటం వల్ల వైరల్, బ్యాక్టీరియా వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. శరీరం రోగనిరోధక శక్తిని బలపరుస్తుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లేత ఆకుల వేప రసంలో అనేక ఔషధ గుణాలు నిండివున్నాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేయగలవని అధ్యయనంలో తేలింది. అంతేకాదు.. వేప గింజలలో ఒక క్రియాశీల సమ్మేళనం ఉంటుంది. ఇది జుట్టు, చర్మానికి హాని కలిగించే పరాన్నజీవులకు వ్యతిరేకంగా పోరాడుతుంది.వేప ఒక ఔషధ మూలిక. ఆయుర్వేదంలో ఉపయోగించే ప్రసిద్ధ పదార్థాలలో వేప కూడా ఒకటి. ఆయుర్వేదంలో వేప చెట్టులోని ఆకులు, పండ్లు, నూనె, వేర్లు, బెరడు, వేప రసం వంటి ప్రతి భాగాన్ని ఔషధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తారు. అయితే, వేప ఆకుల నీటితో కలిగే లాభాలు చాలా మందికి తెలియకపోవచ్చు..ఉదయం లేవగానే ఈ తాజా వేప రసాన్ని తాగడం వల్ల జీర్ణ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. వేప నీరు తాగితే కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాము.ఉదయం ఖాళీ కడుపుతో వేప ఆకుల నీటిని తీసుకోవటం వల్ల వైరల్, బ్యాక్టీరియా వ్యాధుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. శరీరం రోగనిరోధక శక్తిని బలపరుస్తుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. లేత ఆకుల వేప రసంలో అనేక ఔషధ గుణాలు నిండివున్నాయని చెబుతున్నారు. ఇవి క్యాన్సర్ కణాలను నాశనం చేయగలవని అధ్యయనంలో తేలింది. అంతేకాదు.. వేప గింజలలో ఒక క్రియాశీల సమ్మేళనం ఉంటుంది. ఇది జుట్టు, చర్మానికి హాని కలిగించే పరాన్నజీవులకు వ్యతిరేకంగా పోరాడుతుంది. వేప ఆకు పదార్థాలు లేదా రసం గాయాలను నయం చేయడానికి దోహదపడతాయి. వేప పుల్లలతో దంతాలను తోముకుంటుంటే అది నోటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ఇందుకోసం ఒక 10 తాజా లేత వేప ఆకులను తీసుకుని శుభ్రం చేసుకోవాలి.. వాటిని కావాల్సిన నీటిలో వేసుకుని 5 నిమిషాలు నానబెట్టి ఆ తర్వాత వాటిని వడగట్టుకుంటే వేప నీరు సిద్ధమవుతుంది.


## చెప్పులు లేకుండా నడిస్తే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు.. ఆ సమస్యలు దూరం..


చెప్పులు లేకుండా నడవడాన్ని ఎర్తింగ్ అని కూడా పిలుస్తారు. మన దేశంలో ఎప్పటినుంచో ఈ విధానంపై ప్రజల్లో అవగాహన ఉంది. అయితే, ఇటీవల పలు ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి డాక్టర్లు కూడా దీనినే సూచిస్తుండటంతో మరోసారి పాపులర్ గా మారింది. ఉదయాన్నే లేలేత సూర్యకిరణాల మధ్య పచ్చిక బయళ్ల మధ్య నడవడం కొందరికి అలవాటు ఉంటుంది. ఇది కేవలం ఆహ్లాదం కోసం మాత్రమే కాదు.. దీని వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కోరుకునే వారు ఎవరైనా ఎర్తింగ్ పద్ధతిని ఫాలో అవ్వచ్చని నిపుణులు హైలైట్ చెప్తున్నారు. మానవులు రక్షణ కోసం సుమారు 40,000 సంవత్సరాల క్రితం బూట్లు ధరించడం ప్రారంభించారు. అప్పటి నుండి బూట్లు వంపులు ఉన్న చెప్పులు, సపోర్ట్ ఇచ్చేవి, కంఫర్ట్ ఇచ్చేవి ఇలా రకరకాల డిజైన్లు అందుబాటులోకి వచ్చాయి. ఇంట్లో కూడా చెప్పులేసుకుని తిరిగే రోజులు వచ్చాయి. కానీ ఆధునిక పాదరక్షలు మితిమీరిన మద్దతును కలిగి ఉండటం వల్ల పాదాల కండరాలను ఇవి బలహీనపరిచే అవకాశం ఉందని కొందరు నమ్ముతారు. చెప్పులు లేకుండా నడవడం వల్ల గుర్తించదగిన ప్రయోజనాలు ఉన్నట్టు కొన్ని పరిశోధనల్లో తేల్చారు. చెప్పులు లేకుండా నడవడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటో తెలుసుకుందాం.. పాదాలు స్ట్రాంగ్ గా మారతాయి..చెప్పులు లేకుండా నడిచే పిల్లలలో తరచుగా బూట్లు ధరించే వారితో పోలిస్తే బలమైన పాదాలు ఉంటాయి. పెద్దలకు, ముఖ్యంగా వృద్ధులకు, పాదాల కండరాలను బలోపేతం చేయడం వల్ల కింద పడిపోకుండా సంరక్షించవచ్చు. 2021 అధ్యయనంలో సపోర్టివ్ ఫుట్‌వేర్ నుండి మినిమల్ ఫుట్‌వేర్‌కు మారిన పెద్దలు ఆరు నెలల్లో పాదాల బలం 57 శాతం పెరిగిందని వెల్లడించిందని కోల్‌కతా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌కు చెందిన వైద్య నిపుణుల పేర్కొంటున్నారు.పాదాలపై ఒత్తిడి తగ్గుతుంది..బూట్లు లేకుండా నడవడం వల్ల పాదాలను ఎన్నో రకాలుగా కదిలించే వీలు కలుగుతుంది. ఇది పాదాల మెకానిజంను మెరుగుపరుస్తుంది. పాదాల్లో ఉండే కొన్ని రకాల వైకల్యాలను తగ్గిస్తుంది. నడకలో ఉండే లోపాలను కూడా దీని ద్వారా మార్చుకోగలరు. చెప్పులు ధరించడానికి అలవాటుపడిన వారు మొదట్లో చెప్పులు లేకుండా నడిచేటప్పుడు పాదాలు కాస్త అసౌకర్యానికి గురికావచ్చు.. మెల్లిమెల్లిగా దీనిని అలవాటు చేసుకోవచ్చు.పోశ్చర్ కరెక్షన్..చెప్పులు లేకుండా రోజులో కాసేపు నడవడం వల్ల పాదాల కండరాలు, నరాలు బలంగా అవుతాయి. పాదాల గాయాల ప్రమాదం లేకుండా కండరాలను బలోపేతం చేయడం, సమతుల్యతను మెరుగుపరచడం వంటివి చేస్తాయి.ఇవీ సైడ్ ఎఫెక్ట్స్..కార్పెట్ వేసిన ఉపరితలాలపై ఇంటి లోపల చెప్పులు లేకుండా నడవడం సాధారణంగానే సురక్షితం. కానీ గట్టిగా, సాఫ్ట్ గా ఉండే ఫ్లోర్ మీద అంత సేఫ్ కాదు. ముఖ్యంగా బహిరంగ ప్రదేశాలలో చెప్పులు లేకుండా నడవడం వల్ల కోతలు, ఇన్ఫెక్షన్లు (ఉదా. అరికాలి మొటిమలు, అథ్లెట్స్ ఫుట్) వడదెబ్బ వంటి ప్రమాదాలు ఉంటాయి. మధుమేహం లేదా న్యూరోపతి ఉన్నవారికి గాయాల ప్రమాదం ఎక్కువగా ఉంటుంది కాబట్టి చెప్పులు లేకుండా నడవడం వీరికి అంత మంచిది కాదు.



# మనీష్ మల్హోత్రా దీపావళి పార్టీ..
## మెరిసిన బాలీవుడ్ తారలు..

దేశవ్యాప్తంగా దీపావళి సందడి మొదలవకముందే బాలీవుడ్‌లో పండుగ సంబరాలు ప్రారంభమయ్యాయి. ప్రముఖ ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్రా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈసారి కూడా ముంబైలోని తన నివాసంలో సినీ ప్రముఖుల కోసం గ్రాండ్‌గా దీపావళి పార్టీని ఏర్పాటు చేశారు. ఈ పార్టీకి బాలీవుడ్ తారాలోకమంతా కదిలి వచ్చింది. నటీనటులంతా సంప్రదాయ దుస్తుల్లో మెరిసిపోయి, పార్టీకి మరింత గ్లామర్‌ను తీసుకొచ్చారు. బాలీవుడ్ నటుడు షారుఖ్ ఖాన్‌తో పాటు హేమ మాలిని, రేఖ, కరీనా కపూర్ తదితరులు హాజరై సందడి చేశారు. అయితే వీరికి సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి.











# 'మీసాల పిల్ల' ఫుల్ సాంగ్‌తో అంచనాలు పీక్స్‌లో!

మెగాస్టార్ చిరంజీవి హీరోగా, లేడీ సూపర్‌స్టార్ నయనతార హీరోయిన్‌గా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ భారీ చిత్రంలో విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. 2026 సంక్రాంతి బరిలో సినిమాను విడుదల చేయాలని మేకర్స్ లక్ష్యంగా పెట్టుకున్నారు. షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఇటీవల దసరా సందర్భంగా విడుదలైన 'మీసాల పిల్ల' ఫస్ట్ సింగిల్ ప్రోమో మెగా అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. చిరంజీవి గ్రేస్, ఎనర్జీతో చేసిన స్టెప్పులు, భీమ్స్ సిసిరీలియో ఇచ్చిన బీట్ ఫ్యాన్స్‌ను ఫుల్ ఉత్సాహంలోకి తెచ్చాయి.


ఇప్పుడు ఆ పాట ఫుల్ లిరికల్ వీడియో కోసం ఎదురుచూస్తున్న అభిమానుల కోసం ఫుల్ సాంగ్ విడుదల చేశారు. ఈ సాంగ్ శ్రోతలని ఎంతగానో ఆకట్టుకుంది. లిరిక్స్ చాలా క్యాచీగా ఉన్నాయి. ఉదిత్ నారాయణ చాలా రోజుల తర్వాత చిరు సినిమా కోసం వాయిస్ అందించారు. దీంతో సాంగ్‌పై హైప్ మరింత పెరిగింది. 'మీసాల పిల్ల' పాటకు భీమ్స్ సిసిరీలియో ఎనర్జిటిక్ మ్యూజిక్ అందించిన విషయం తెలిసిందే. చిరంజీవి స్టెప్పులు, అనిల్ మాస్ ట్రీట్మెంట్ కలిస్తే ఈ పాట సంక్రాంతి సెన్సేషన్ అవుతుందనే అంచనాలు పెంచేసింది. మొత్తానికి, 'మన శంకర వరప్రసాద్ గారు' సినిమా నుంచి వస్తున్న ప్రతి అప్‌డేట్ మెగా అభిమానుల్లో కొత్త ఉత్సాహం నింపుతోంది. 'మీసాల పిల్ల' ఫుల్ సాంగ్ విడుదల కావడంతో మెగా ఫ్యాన్స్ సంబరాల్లో మునిగిపోయారు.కాగా, . గతంలో ఉదిత్ నారాయణ చిరంజీవి కోసం 'కైకలూరి కన్నెపిల్లా', 'రామ్మా చిలకమ్మా', 'వానా వానా', 'రాధే గోవింద' వంటి సూపర్‌హిట్ సాంగ్ పాడారు. చాలా రోజుల తర్వాత ఇప్పుడు మన శంకర వరప్రసాద్ గారు కోసం మీసాల పిల్ల పాట పాడి ఛార్ట్‌బస్టర్ చేశారు. ఈ పాట ఇంత సక్సెస్ కావడం పట్ల ఫ్యాన్స్ కూడా ఫుల్ ఖుషీ అవుతున్నారు

### శ్రద్ధాకపూర్
# ఫాంటసీ సినిమా..

బాలీవుడ్‌లో ఉన్న మోస్ట్ టాలెంటెడ్ భామల్లో శ్రద్ధాకపూర్ ఒకరు. ఈ భామ హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో నటించిన స్త్రీ 2 బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. స్క్రిప్టుల ఎంపికలో ఆచితూచి వ్యవహరించే ఈ భామకు సంబంధించిన కొత్త వార్త ఒకటి నెట్టింట వైరల్ అవుతోంది. శ్రద్ధాకపూర్ ఈ సారి ఫాంటసీ సినిమాకు ఒకే చెప్పిందట. పహడ్‌పంగిర టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాకు రహి అనిల్ బర్వే దర్శకత్వం వహించనున్నాడు. ఫెమినిజం బ్యాక్ డ్రాప్ స్టోరీతో రాబోతున్న ఈ చిత్రాన్ని ఏక్తాకపూర్ తెరకెక్కించనుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. పురాణం, జానపద కథల నేపథ్యంలో సాగే ఫాంటసీ నేపథ్య కథ అట.

ఇండియన్ సినిమాలో ఉన్న బెస్ట్ హార్రర్ థ్రిల్లర్ ప్రాజెక్టుల్లో టాప్‌లో ఉంటుంది తాజా టాక్ ప్రకారం రహి అనిల్ ఈ చిత్రాన్ని తుంబాడ్ యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కించాలని అనుకున్నాడట. అయితే యాక్టర్ కమ్ ప్రొడ్యూసర్ సోహమ్ షాతో వచ్చిన విబేధాల కారణంగా ఈ ఆలోచన నుంచి విరమించుకున్నాడని బీటౌన్ సర్కిల్ సమాచారం. మరి పహడ్‌పంగిరకు సంబంధించి శ్రద్ధాకపూర్ టీం నుంచి ఎలాంటి స్పందన వస్తుందో చూడాలి.








# డేటింగ్ రూమర్స్..
## గర్ల్‌ఫ్రెండ్‌తో పార్టీకి హాజరైన తమన్నా మాజీ ప్రియుడు



మిల్కీ బ్యూటీ తమనాతో బ్రేకప్ తర్వాత బాలీవుడ్ నటుడు విజయ్ వర్మ మరో నటితో ప్రేమలో పడ్డట్లు తెగ ప్రచారం జరుగుతోన్న విషయం తెలిసిందే. దంగల్ బ్యూటీ ఫాతిమా సనా షేక్ తో విజయ్ వర్మ డేటింగ్‌లో ఉన్నారంటూ బాలీవుడ్ మొత్తం కోడై కూస్తోంది ఇటీవలే వీరిద్దరూ ముంబైలో ఓ కేఫ్ దగ్గర ఎంతో క్లోజ్‌గా కనిపించడంతో డేటింగ్ వార్తలు పుట్టుకొచ్చాయి. అయితే, ఇప్పుడు ఆ రూమర్స్‌కు బలంచేకూరుస్తూ ఇద్దరూ ఓ పార్టీలో మెరవడం హాట్ టాపిక్‌గా మారింది. ప్రముఖ డిజైనర్ మనీశ్ మల్హోత్రా తన ఇంట్లో.. స్నేహితులు, కుటుంబ సభ్యులకు ఇటీవలే దివాళి పార్టీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ పార్టీకి పలువురు బీటౌన్ తారలు హాజరై సందడి చేశారు. ఈ పార్టీకి విజయ్ వర్మ-ఫాతిమా సనా షేక్ కూడా హాజరయ్యారు. ఇందుకు సంబంధించిన కొన్ని ఫొటోలను ఫాతిమా సోషల్ మీడియాలో పోస్టు చేశారు. ఆమె షేర్ చేసిన ప్రతి ఫొటోలోనూ వీరిద్దరూ చాలా క్లోజ్‌గా కనిపించారు. దీంతో ఈ వ్యవహారం మరోసారి నెట్టింట షికారు చేస్తోంది.తమన్నా, బాలీవుడ్ నటుడు విజయ్ వర్మ గత రెండేళ్లుగా రిలేషన్‌లో ఉన్న విషయం తెలిసిందే. 2023లో విడుదలైన 'లస్ట్ స్టోరీస్-2' వెబ్‌సిరీస్ సమయంలో వీరిద్దరూ క్లోజ్ అయ్యారు. ఈ సిరీస్ చిత్రీకరణ సమయంలోనే ప్రేమలో పడ్డారు. అప్పటి నుండి ఇద్దరు చాలా అన్యోన్యంగా ఉంటూ కలిసి తిరిగారు. పార్టీలు, ఈవెంట్స్‌కు ఇద్దరూ కలిసే వెళ్లేవాళ్లు. తమ లవ్‌ఎఫైర్ గురించి అనేక సందర్భాల్లో ఈ జంట మాట్లాడారు. సరైన సమయంలో పెళ్లి చేసుకుంటామని కూడా చెప్పారు. అయితే మనస్పర్థల కారణంగా వీరు తమ బంధానికి గుడ్‌బై చెప్పేశారు. ప్రస్తుతం ఎవరి పనుల్లో వారు బిజీగా మారిపోయారు.ఇక ఫాతిమా సనా షేక్‌కి 'దంగల్' సినిమాతో ఫుల్ ఫేమస్ అయిన విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత ఆమె 'థగ్స్ ఆఫ్ హిందుస్థాన్', 'లూడో', 'థార్', 'సామ్ బహదూర్' వంటి సినిమాల్లో నటించి మంచి పేరు తెచ్చుకుంది. ప్రస్తుతం విజయ్ %-% ఫాతిమా కలిసి 'గుస్తాఖ్ ఇష్క్' అనే సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా ద్వారా ఫ్యాషన్ డిజైనర్ మనీష్ మల్హోత్ర నిర్మాతగా అరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం నవంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.


Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986